## గణనాథునికి ఘన వీడ్కోలు

**కడ్తాల్, సెప్టెంబరు 27 ప్రభాతవార్త :** వినాయక చవితి పండగను పురస్కరించుకుని ప్రతిష్టించిన గణనాథులకు 11 రోజులుగా విశేష పూజలందుకున్నారు. కడ్తాల్ మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో ప్రతిష్టించిన గణనాథుల నిమజ్జన కార్యక్రమం నిర్వహించారు. పలు గణనాథుల లడ్డు వేలం పాట నిర్వహించగా మైసిగండి పెద్ద వినాయకుడి లడ్డు రూ. 5 లక్షలకు సర్పంచ్ రామావత్ తులసి రామ్ నాయక్, వివిధ యువజన సంఘాల ఆధ్వర్యంలో గణనాథుల లడ్డూలను దక్కించుకున్న వారిని శాలువాలతో ఉత్సవ కమిటి సభ్యులు ఘనంగా సన్మానించారు. అనంతరం నిర్వహించారు. ఊరేగింపులో మహిళలు, యవతీ, యువ గణపతి బప్పామోరియా అంటూ పవిత్రమైన వినాయక లడ్డూను గజానున్ని వాహనంలో కూర్చోబెట్టి గ్రామంలోని పురవీధుల్లో ఊరేగించారు. ఊరంగా ఊరేగింపుగా నిమజ్జనాలకు తరలించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించారు. కార్యక్రమంలో పిసిసి సభ్యులు అయిళ్ళ శ్రీనివాస్‌గౌడ్, ఎంపిపి కమ్లిమొత్యనాయక్, సర్పంచ్ తులసిరామ్‌నాయక్, ఆలయ ట్రస్టు ఛైర్మన్ శిరోలి పంతునాయక్, ఉపసర్పంచ్ రాజారాం, దుద్యనాయక్, జోహార్‌లాల్‌నాయక్, రెడ్యానాయక్, వినోద్, శేఖర్‌గౌడ్, హీరసింగ్, హర్యనాయక్, పాండునాయక్, శంకర్, కిషన్, అమృ, రాందాస్, అరుణ్, రవి, మహిళలు పాల్గొన్నారు.



గణనాథులను ఊరేగింపుగా నిమజ్జనానికి తరలిస్తున్న దృశ్యం

## తెలంగాణ తొలి,మలి దశలో ఉద్యమ స్ఫూర్తి దాత కొండా లక్ష్మణ్ బాపూజీ

**వికారాబాద్, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త:** తెలంగాణ తొలి, మలి దశలో పోరాటం సలిపిన ఉద్యమ స్ఫూర్తి దాత కొండా లక్ష్మణ్ బాపూజీ అని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి కొనియాడారు. బుధవారం జిల్లా కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో వెనుకబడిన తరగతుల అబివృద్ధి శాఖ ఆధ్వర్యంలో స్వర్గీయ ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 108వ జయంతి ఉత్సవాలను నిర్వహించారు. ముందుగా జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి, టీఎస్‌ఈడబ్ల్యూ ఐడీసీ మాజీ చైర్మన్ నాగేందర్‌గౌడ్, ఎంపీపీ చంద్రకళ, పలు సంఘాల నాయకులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి బాపూజీ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సమావేశంలో కొండ లక్ష్మణ్ బాపూజీ విగ్రహ ప్రతిష్టాపన కోసం వచ్చిన ప్రతిపాదనపై జిల్లా కలెక్టర్ స్పందిస్తూ.. రానున్న రోజుల్లో మహనీయుల విగ్రహాలను ప్రతిష్టించేందుకు తన వంతు సహాయ సహకారాలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వె ఎకబడిన తరగతుల అభివృద్ధి అధికారి ఉపేందర్, డీటీఓ కొటాజి, ధారూరు మండల ప్రజా పరిషత్ ఉపాధ్యక్షులు విజయ్, స్థానిక నాయకులు బి.కృష్ణయ్య, పద్మశాలి సంఘం నాయకులు డాక్టర్ వీరయ్య, కే.బాలకృష్ణయ్య, తిరుపతి, నరేష్ తదితరులు పాల్గొన్నారు.



కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్ళు అర్పిస్తు జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి

### రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో...

**రంగారెడ్డి ప్రతినిధి, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త:** కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఆయనకు ఘన నివాళులర్పించారు. కొండా లక్ష్మణ్ బాపూజీ తెలంగాణ గర్వించే గొప్ప నేత తెలంగాణ రాష్ట్ర బీసీ ఫ్రంట్ చైర్మన్ జీ.మల్లేష్‌యాదవ్, పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షులు నిరంజన్‌లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా బీసీ ఫ్రంట్ అధ్యక్షులు కృష్ణయాదవ్‌తో పాటు పలువురు పద్మశాలి సంఘం సభ్యులు తదితరులు ఉన్నారు.



కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

# రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్ వార్త

## అనుమానిత వ్యక్తుల పట్ల పోలీసులకు సమాచారం అందించాలి
### -దౌల్తాబాద్ ఎస్సై రమేశ్‌కుమార్

**దౌల్తాబాద్, సెప్టెంబరు 27 ప్రభాతవార్త:** ప్రజలు అనుమానిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉంటూ పోలీసులకు సమాచారం అందించాలని దౌల్తాబాద్ ఎస్సై రమేశ్‌కుమార్ తెలిపారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కొంత మంది వ్యక్తులు బ్లాక్ కలర్ రెండు యూనికాన్ బైక్‌లపై తిరుగుతూ తాము పోలీసులమని చెబుతూ ఫేక్ ఐడీ కార్డులు చూయిస్తూ ఒంటరిగా కనిపించే వారి దగ్గరికి వెళ్లి మెడలో బంగారు అభరణాలు, ఇతర ఖరీదైన వస్తువులు ఉంటే వాటికి బయటకు కనిపించకుండా ధరించాలని చెబుతూ దొంగలున్నారని మాయ మాటలతో అభరణాలను ఓ కవర్లో పెట్టుకోమని సలహా ఇచ్చి ఆ కవర్‌ను దొంగిలించుకొని వెళ్తున్నట్లు సమాచారం వచ్చిందన్నారు. ఇందుకు దౌల్తాబాద్ మండల ప్రజలు అప్రమత్తంగా ఉంటూ అలాంటి వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలన్నారు.

# ఆసక్తికరంగా కల్వకుర్తి రాజకీయాలు!

-బీఆర్ఎస్ పార్టీకి పలువురు బై...బై?
-కాంగ్రెస్‌లోకి ఎమ్మెల్సీ కసిరెడ్డి?
-గోడ మీది పిల్లిలా మాజీ మంత్రి చిత్తరంజన్‌దాస్?
-కసిరెడ్డి బాటలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ బాలాజీసింగ్, ఎంపీపీలు, సర్పంచులు, బీఆర్ఎస్ కీలక నేతలు
-సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి ఆశలపై కాంగ్రెస్ నీళ్లు?



**ఆమనగల్లు, సెప్టెంబర్27, ప్రభాతవార్త:** ఎన్నికల గడువు దగ్గర పడుతున్న తరుణంలో కల్వకుర్తి రాజకీయాలు ఆసక్తికరంగా మారుతున్నాయి. అసమ్మతి నేతల వలసల పుకార్లు బీఆర్ఎస్ పార్టీని ఉలిక్కిపాటుకు గురి చేయడమే కాకుండా కాంగ్రెస్ పార్టీలో అనుకోని ఆసక్తి పరిణమాలు చోటుచేసుకుంటున్నట్లు తెలుస్తుంది. మారబోతున్న రాజకీయ సమీకరణాలతో రెండు పార్టీలు ఇప్పుడు కల్వకుర్తి టాక్ ఆఫ్ ద టౌన్‌గా మారాయి. వచ్చే ఎన్నికలలో కల్వకుర్తి నియోజకవర్గం నుండి బీఆర్ఎస్ తరపున బరిలో నిలిచేందుకు ఆశలు పెట్టుకున్న అధికార పార్టీ ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డికి టిక్కెట్టు రాకపోవడంతో రాజకీయ వేడి రాజుకున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. బీఆర్ఎస్ పార్టీ అధిష్టానం సిట్టింగ్ ఎమ్మెల్యేకే టిక్కెట్టు కేటాయించడంతో ఆపార్టీలో అసమ్మతి సెగ రాజుకుంది. ఎమ్మెల్యే గుర్కా జైపాల్‌యాదవ్‌కు టిక్కెట్టు కేటాయించడాన్ని నిరసిస్తూ ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి బహిరంగంగానే వ్యతిరేకించి అసమ్మతి రాగం అందుకున్నారు. కసిరెడ్డికి తోడు పలువురు నేతలు సైతం జైపాల్‌యాదవ్ అభ్యర్థిత్వాన్ని వ్యతిరేకిస్తూ కల్వకుర్తి అధికార పార్టీలో అలజడి లేపారు. ఊహించని విధంగా పార్టీలో సొంత కుంపట్టి గుప్పున లేచి అభ్యర్థిపై తమ అక్కసును బహిరంగంగానే వ్యతిరేకించారు. కాగా 2014 ఎన్నికలలో కల్వకుర్తి నుండి టిక్కెట్టు ఆశించి భంగపాటుకు గురైన కసిరెడ్డి2023 ఎన్నికల బీఆర్ఎస్ టిక్కెట్టుపై ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్‌తో కసిరెడ్డికి ఉన్న అత్యంత సానిహిత్యం టిక్కెట్టు రాకకు దోహదం చేస్తుందని ప్రగాఢంగా విశ్వసించి కసిరెడ్డి భంగపడ్డారు. ఆయన ఆశలు ఆవిరి కావడంతో తీవ్ర మనస్థాపం చెంది వ్యతిరేక స్వరం పెంచారు. అధిష్టానం బుజ్జగింపులకు దిగినా ఆయన ససేమిరా అన్నట్లు తెలుస్తుంది. కసి మీద ఉన్న కసిరెడ్డికి కాంగ్రెస్‌పార్టీ ఎర్రతివాచీ పరిచిందనే వార్తలు వినిపిస్తున్నాయి. వచ్చే ఎన్నికలలో పార్టీ టిక్కెట్టు కేటాయిస్తామని స్పష్టమైన హామి రావడంతో కసిరెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు సన్నాహాలు చేసుకుంటున్నట్లు తెలుస్తుంది. నిరాశతో ఉన్న కసిరెడ్డిని ఎలాగైన ఒప్పించేందుకు అధిష్టానం ప్రత్యేకంగా ఈమధ్యనే కసిరెడ్డిని రెండు పర్యాయాలు ప్రగతి భవన్‌కు పిలిపించుకుని స్వయంగా మంత్రి కేటీఆర్ కసిరెడ్డిని చల్లబర్చేందుకు ప్రయత్నించినట్లు వార్తలు వినిపించాయి. అయినా కసిరెడ్డి అసంతృప్తి వీడకపోవడంతో తుది నిర్ణయం మీదే అని అధిష్టానం చెప్పినట్లు తెలుస్తుంది. కాగా కసిరెడ్డి కాంగ్రెస్‌పార్టీలోకి వెళితే ఆయన వెంట నాగర్‌కర్నూల్ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ఠాకూర్ బాలాజీసింగ్, కడ్తాల ఎంపీపీ కమ్లీ మోత్యనాయక్, ఆమనగల్లు ఎంపీపీ అనిత విజయ్‌తో పాటు కల్వకుర్తి, వెల్దండ, మాడ్గుల, తలకొండపల్లి మండలాలకు చెందిన పలువురు పార్టీ కీలక నేతలు, సర్పంచులు కాంగ్రెస్‌పార్టీలో చేరనున్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. అలాగే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి చిత్తరంజన్‌దాస్ కూడా సిట్టింగ్ ఎమ్మెల్యేపై అసంతృప్తితో పార్టీ వీడనున్నట్లు వార్తలు వినిపించాయి. అసంతృప్తితో ఉన్న మాజీ మంత్రిని బీజేపీ లైన్‌లోకి లాగడానికి చర్చలు కూడా జరిగినట్లు వార్తలు వినిపించాయి. కాగా కసిరెడ్డి మీద చిత్తరంజన్‌దాస్‌కు మంచి అభిప్రాయమే ఉండడంతో దాస్ కూడా కసిరెడ్డి బాటలో నడుస్తాడనే వార్తలు గుప్పుమంటున్నాయి. ప్రస్తుతం దాస్ గోడమీది పిల్లిలా ఉన్నట్లు వినికిడి వినిపిస్తుంది. కాగా కాంగ్రెస్ నుండి కల్వకుర్తి టిక్కెట్టుపై స్పష్టమైన హామి లభించడంతోనే కసిరెడ్డి బీఆర్ఎస్ పార్టీని వీడేందుకు వేగంగా పావులు కదుపుతున్నట్లు తెలుస్తుంది. ఇప్పటికే తన అనుచరగణంతో పలుదఫాలుగా చర్చించి తుది నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తుంది. అన్ని కుదిరితే ఈనెలాఖరున కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకునేరుకు రంగం సిద్దం చేసుకుంటున్నట్లు తెలుస్తుంది. కాగా కసిరెడ్డి చేరికలతో కాంగ్రెస్ పార్టీలో కూడా వేగంగా రాజకీయ సమీకరణాలు చోటుచేసుకుంటాయని రాజకీయవర్గాలు అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నాయి. కసిరెడ్డి కాంగ్రెస్‌లోకి రావడానికి మాజీ ఎమ్మెల్యే చల్లానే అనే వార్తలు వినిపిస్తున్నాయి. కసిరెడ్డి కన్ఫర్మ్ అయితే వంశీచంద్‌రెడ్డి స్వయంగా బరి నుండి తప్పుకుంటాడని, దీంతో కల్వకుర్తి కాంగ్రెస్‌లో ఆసక్తికర పరిణామాలు చోటుచేసుకోబోతున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా కాంగ్రెస్ టిక్కెట్టుపై ఆశలు పెట్టుకుని రాజకీయ రంగ ప్రవేశం చేసిన ఐక్యత ఫౌండేషన్ వ్యవస్థాపక చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి భవితవ్యం చర్చనీయాంశంగా మారింది. గత సంవత్సర కాలంగా ప్రజలలోకి సునామీలా దూసుకుపోయి అనతికాలంలోనే కల్వకుర్తి నియోజకవర్గంలో తనకంటూ ఒక గుర్తింపు, వ్యక్తిగత బలగం సంపాధించుకుని వచ్చే ఎన్నికలకు సిద్దమవుతున్న రాఘవేందర్‌రెడ్డికి కసిరెడ్డి చేరిక అనుకోని పరిణామాలను తీసుకువస్తుందనే భావన మొదలైంది. ఒకవేళ కాంగ్రెస్ పార్టీ సుంకిరెడ్డికి మొండి చేయి చూపితే తదుపరి పరిణామం ఏమిటనేది ఇప్పుడు ఆసక్తి రేపుతుంది. కాంగ్రెస్‌పార్టీ కసిరెడికే జై కొడితే ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ స్వతంత్ర అభ్యర్థిగా బరిలో దిగే అవకాశాలు ఉంటాయంటున్నారు ఆయన అభిమానులు. దీంతో కల్వకుర్తి రాజకీయాలు రోజురోజుకు ఆసక్తి రేకెత్తిస్తున్నాయి.

## రైతుల సంక్షేమానికి సిఎం కెసిఆర్ ఆహర్నిశలు కృషి

-గోదాముల నిర్మాణానికి 3 ఎకరాలు కేటాయించాలి
-తెలంగాణాలోనే నెంబర్‌వన్ సోసైటీ కావాలి: మంత్రి

**ఘట్‌కేసర్, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త:** దేశంలో ఏరాష్ట్రంలో కూడా రైతుబంధు, రైతుభీమా పథకాలను అమలు చేయడం లేదని సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ఆదర్శంగా నిలుస్తున్నాయని రాష్ట్ర కార్మిక, ఉపాధి కల్పనాశాఖ చామకూర మల్లారెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ రైతు సేవా సహకార సంఘం సర్వసభ్య సమావేశం బుధవారం నారాయణగార్డెన్స్‌లో సోసైటీ చైర్మన్ సింగిరెడ్డి రాంరెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈసందర్భంగా సోసైటీ మేనేజర్ జయప్రకాష్ సంఘం 47వ వార్షిక నివేదిక (2022-23)ను చదివి వినిపించారు. మంత్రి మల్లారెడ్డి ముఖ్యఅతిధిగా విచ్చేయగా చైర్మన్, ఎండి, డైరక్టర్లు పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. మంత్రి మల్లారెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వాల హయాంలో రైతులకు అన్నరకాల సమస్యలతో ఆత్మహత్యలు చేసుకునే వారని బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే వ్యవసాయం గొప్పగా మారిందన్నారు. తెలంగాణా రాష్ట్రంలోనే అత్యధికంగా పంటదిగుబడి వస్తుందని, రైతులకు తగిన గిట్టుబాటుధర వస్తుందని తెలిపారు. ఘట్‌కేసర్ సోసైటీలో రాష్ట్రంలోనే నెంబర్‌వన్ సంఘంగా అభివృద్ధి చెందడానికి పాలకవర్గం సమిష్టిగా కృషి చేయాలని సూచించారు. రైతుబంధు ద్వారా రైతులకు ఏడాదికి రెండుసార్లు పెట్టుబడి సాయం అందుతుందని, చనిపోయిన రైతు కుటుంబానికి రైతుభీమా కింద రూ.5 లక్షలు అందుతుందని ఆయన పేర్కొన్నారు. రైతులకు సకాలంలో పంటరుణాలు, ఋణమాఫీ, ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉంచేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని వివరించారు. సోసైటీ పాలకవర్గం 3 ఎకరాల భూమి కేటాయించాలని విజ్ఞప్తి చేశారని జిల్లా కలెక్టర్‌తో చర్చించి కొర్రెముల సమీపంలోని ప్రభుత్వభూమిని కేటాయించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కాగా మంత్రి ప్రసంగిస్తుండగా ఎదులాబాద్‌కు చెందిన కూరం బిక్షపతి పంటరుణం అందడం లేదని నిరసన తెలియజేయడంతో మంత్రి కొద్ది సేపు మాట్లాడి వెళ్తుండగానే రైతులు అందరూ లేవడంతో జడ్పీచైర్మన్, ఎంపిపి, సోసైటీ చైర్మన్‌లకు మాట్లాడే అవకాశం లేకుండా పోయింది. అంతకుమందు సోసైటీలో ఋణాలు తీసుకున్న రైతుల వివరాలను అన్ని గ్రామాల వారిగా పేర్లు తప్పకుండా చదవాలని మర్రిపల్లి గూడ రెవెన్యూ గ్రామమైనప్పటికి ఎదులాబాద్ అని పొందుపరచారని మార్పు చేయాలని మాజీ సర్పంచ్ చిలుగూరి సాయిలు, సీబీఎఫ్‌సీ సభ్యులు మహిపాల్‌రెడ్డి పేర్కొన్నారు. అనంతరం మంత్రితో పాటు, జడ్పీచైర్మన్ మలిపెద్ది శరత్ చంద్రారెడ్డిలను పాలకవర్గం శాలువాలతో సన్మానించారు. ఈసభలో ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి, సర్పంచ్ నల్లోళ్ల యాదగిరి, ఎంపిటిసి గట్టగళ్ల రవి, ఆర్‌బిఎస్ సమన్వయకర్త కొంతం అంజిరెడ్డి, సోసైటీ వైఎస్‌చైర్మన్ బద్దం అనంతరెడ్డి, డైరక్టర్లు రేసు లక్ష్మారెడ్డి, జిల్లాల పోచిరెడ్డి, బీరెడ్డి ప్రవంతి, వడిత్య మహేందర్, చంధుపట్ల ధర్మారెడ్డి, కొమిరెడ్డి ఉదయ్‌కుమార్‌రెడ్డి, గ్యార వెంకటేశ్, గోపు బాల్‌రాజ్,వొంగూరి లక్ష్మమ్మ, ఇటికాల రామకృష్ణారెడ్డి, ఎండి ఎం.కరుణాకర్, యూబిఐ మేనేజర్ వివేక్, సోసైటీ మాజీ చైర్మన్ హనుమంతరెడ్డి, కౌన్సిలర్లు చందుపట్ల వెంకట్‌రెడ్డి, సింగిరెడ్డి సాయిరెడ్డి, ఏఈఓ సురేశ్‌రెడ్డి, మాజీ సర్పంచులు బైనగారి నాగరాజు, సత్తయ్య, మాజీ డైరక్టర్ ఆకిటి నర్సింహ్మారెడ్డి, రెడ్డి సంఘం అధ్యక్షులు కట్టా జనార్ధన్‌రెడ్డి, రైతులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



ఘట్‌కేసర్ రైతు సేవా సహకార సంఘం సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి మల్లారెడ్డి

## మహేశ్వరం నియోజకవర్గంలో విద్యకు ప్రాధాన్యం

-ముఖ్యమంత్రి కెసిఆర్ స్ఫూర్తితో నియోజకవర్గంలో అన్ని కులాలకు ఆత్మగౌరవ భవనాలు
-మహేశ్వర మండలాభివృద్ధికి బాటలు వేస్తూ పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిన మంత్రి సబితా ఇంద్రారెడ్డి

**రంగారెడ్డి ప్రతినిధి, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త:** మహేశ్వరం నియోజకవర్గం విద్యాలయాలకు నిలయంగా మారిందని, విద్యకు అధిక ప్రాధాన్యత కేటాయిస్తున్నామని విద్యాశాఖ మంత్రి సబిత ఇంద్రారెడ్డి అన్నారు. బుధవారం మహేశ్వర మండల కేంద్రంలో రూ.26కోట్ల వ్యయంతో నిర్మించే పాలిటెక్నిక్ కళాశాల భవన నిర్మాణానికి, రూ.10లక్షలతో నిర్మించే కార్మిక భవన నిర్మాణానికి, రూ.15లక్షలతో నిర్మించే కుర్మ సంఘ భవన నిర్మాణానికి, రూ.1కోటి నిధులతో ఉప్పు గడ్డ తండా వద్ద సేవాలాల్ గుడి వద్ద మండప నిర్మాణానికి, రూ.90లక్షల నిధులతో వీరశైవ లింగాయత్, గాండ్ల సంఘం, ఆర్యవైశ్య సంఘం, అరకటికే, బుడగ జంగాలు, గంగాపుత్ర, ఉప్పరి సంఘం, పద్మశాలి 9 కులాలకు సంబంధించి నిర్మించే ఆత్మగౌరవ భవన నిర్మాణాలకు శంకుస్థాపన, రూ.1కోటి 20లక్షలతో నిర్మించిన జూనియర్ కళాశాల భవనాన్ని స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ సీఎం కేసీఆర్ రాష్ట్రంలో ఒక్కో కులానికి ఆత్మగౌరవ భవనాలు నిర్మిస్తున్నారన్నారు. అదే స్ఫూర్తితో నియోజకవర్గంలో కూడా పెద్ద ఎత్తున కుల సంఘాల ఆత్మగౌరవ భవనాలు నిర్మిస్తున్నట్లు తెలపారు. ఒకే రోజు సుమారు 10 కుల సంఘాలకు రూ.1కోటి 5 లక్షలతో మహేశ్వర మండలంలో శ్రీకారం చుట్టడం ఎంతో సంతోషకరంగా ఉందన్నారు. కుల వృత్తుల వారికి అండగా ఉండాలని, ముఖ్యమంత్రి కేసీఆర్ అనేక కార్యక్రమాలు చేపడుతున్నారన్నారు. బీసీల్లోని కుల, చేతి వృత్తుల వారికి ఒక్కో కుటుంబానికి రూ.1లక్ష సహాయం చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. మహేశ్వరం నియోజకవర్గంలో స్థానిక నిరద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభించేలా కృషి చేస్తామన్నారు. ఫ్యాక్స్ కాన్ సంస్థ నేడు మరింతగా పెట్టుబడులు పెంచిందని, 9 నెలల్లో ప్రారంభం కానుందని, లక్ష మందికి ఉపాధి లభిస్తుందని, స్థానిక యువతకు అవకాశాలు లభిస్తాయన్నారు. ఈ ప్రాంతం వరకు మెట్రో ఏర్పాటుకు ముఖ్యమంత్రి కేసీఆర్ రూ.6600కోట్లతో ప్రతిపాదనలు సిద్ధం చేస్తారని, తద్వారా ఈ ప్రాంతం రూపు రేఖలు పూర్తిగా మారిపోతాయన్నారు. తెలంగాణ భవిష్యత్తుకు కేసీఆర్ వెంటే ఉండాలని, బీఆర్ఎస్‌ను ఆదరించాలని మంత్రి పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి కేసీఆర్ మానస పుత్రిక పల్లె ప్రగతితో గ్రామాల్లో సమూల మార్పులు వచ్చాయని, స్వచ్ఛతకు నిలయాలుగా మారయన్నారు. మన తెలంగాణ పల్లెలకు జాతీయ స్థాయిలో అవార్డులు రావడమే అందుకు నిదర్శమన్నారు. రాష్ట్రంలో 12వేల 769 గ్రామ పంచాయతీల్లో ట్రాక్టర్లు, ట్రాలీలు, ట్యాంకర్లను సమకూర్చి, నర్సరీలు, డంపింగ్‌యార్డ్‌లు, వైకుంఠ దామాలను, పల్లె ప్రకృతి వనాలు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. రాష్ట్రంలోని అన్ని గ్రామ పంచాయిల్లో 1 వెయ్యి 329 కోట్ల 73లక్షల వ్యయంతో వైకుంఠ దామాలను పూర్తి చేశామన్నారు. అదే విధంగా రైతుల కోసం రూ.535 కోట్ల 44 లక్షల వ్యయంతో రాష్ట్రంలో 2601 రైతు వేదికలను నిర్మించినట్లు ఆమె పేర్కొన్నారు.సీఎం కేసీఆర్ ఇండ్లు లేని నిరుపేదలకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని నిర్ణయించారని, అదే విధంగా అర్హులైన వారికి గృహలక్ష్మి పథకం 3 లక్షల ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు తెలపారు. విద్య, వైద్యంకు బాటలు వేస్తూ, 24 గంటల ఉచిత విద్యుత్ ఇస్తూ రోడ్లు, లైట్లు, తాగునీరు, డ్రైనేజీలు పాటు మహేశ్వరం నియోజకవర్గంలో అన్ని రంగాల అభివృద్ధికి బాటలు వేస్తున్నామన్నారు. రైతుబంధు, రైతుభీమా, ఆసరా పెన్షన్లు, కళ్యాణలక్ష్మి, షాది ముబారక్, కేసీఆర్ కిట్, న్యూట్రిషన్ కిట్లు, దళితబంధు, బీసీ, మైనార్టీ బంధు, గృహలక్ష్మి లాంటి అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్న కేసీఆర్ సర్కారకు ప్రతి ఒక్కరు అండగా నిలుబడాలన్నారు. అనంతరం మంత్రిని పలువురు శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మండల పరిషత్ ఇంచార్జీ అధ్యక్షురాలు సునితాఅంజ నాయక్,మంచన్‌పల్లి సర్పంచ్ కంది అరుణ రమేష్,ఉప సర్పంచ్ నర్సింహ్మా యాదవ్,బిఆర్ఎస్ నాయకులు మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఎ.రాజు నాయక్, సింగిల్ విండో చైర్మన్ పాండు యాదవ్,నియోజకవర్గ బిసి సెల్ అధ్యక్షుడి బి.మల్లేష్ యాదవ్,కె.చంద్రయ్య ముదిరాజ్ ,కర్నాటి మనోహర్ ,ఎస్.ఆనందం,ఎం.నవీన్,ఎస్.సుదీర్ గౌడ్, ఎంఎ షమీర్,తదితరులు పాల్గొన్నారు.



అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి

## మన్నెగూడ సమీపంలో ఘోరరోడ్డు ప్రమాదం

- బైకును ఢీకొన్న డిసిఎం
-కిందపడ్డ బైకిస్టులపై మరోలారీ వెళ్లడంతో ఇద్దరు అక్కడికక్కడే మృతి

**పూడూరు, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త :** వికారాబాద్ జిల్లా పూడూరు మండలం పరిధిలోని మన్నెగూడ వద్ద ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది.ఈ సంఘటనలో ఇద్దరు అక్కడికక్కడే మృతిచెందారు.చెన్‌గోముల్ ఎస్ఐ గిరి కథనం ప్రకారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నెల్లూరు పట్టణానికి చెందిన మండవ గునేంద్ర కుమార్ అలియాస్ బన్నీ (28) టీ కొట్టు వ్యాపారం చేసుకుంటు తన తల్లి శారదతో కలిసి వికారాబాద్ జిల్లా పరిగి పట్టణం, టీచర్స్ కాలనీలో నివానం ఉంటున్నారు.అయితే మంగళవారం సాయంత్రం తనవద్ద పనిచేసే లక్ష్మి అనేమహిళతో కలిసి టిఎస్ 34,జి 7535 నెంబరు గల బైకుపై పరిగి నుండి హైద్రాబాద్ వైపు హైద్రాబాద్,బీజాపూర్ జాతీయ రహాదారిపై వెళుతున్నారు.సాయంత్రం 5.30గంటల ప్రాంతంలో పూడూరు మండలం చెన్‌గోముల్ పోలీస్ స్టేషన్ సమీపంలోకి రాగానే అదే వైపునుండి వెళుతున్న టిఎస్ 12 యుసి 5166 నెంబరుగల డిసిఎం డ్రైవరు అజాగ్రత్తతో నడిపి బైకును ఢీకొట్టగా,గునేంద్రకుమార్,లక్ష్మీలు ఇద్దరు కిందపడిపోయారు.అదే సమయంలో హైద్రాబాద్ వైపునుండి ఎదురుగా వస్తున్న టిఎస్34 టిబి4419 నెంబరుగల్ల లారీని క్లీనర్ అజాగ్రత్తగా నడిపి కిందపడి ఉన్న గునేంద్రకుమార్ (బన్నీ),లక్ష్మీలపైనుండి తోలగా ఇద్దరు అక్కడికక్కడే మృతిచెందారు.మృతుడు గునేంద్రకుమార్ (బన్నీ) తల్లి మండవ శారద పిర్యాదుమేరకు చెన్‌గోముల్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## ఆశావర్కర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలి

-పనికి తగిన వేతనం అందించాలి
-ఆశావర్కర్ల సమ్మెకు సంఘీభావం తెలిపిన వీర్లపల్లి



నందిగామలో ఆశావర్కర్ల సమ్మెలో మాట్లాడుతున్న వీర్లపల్లి శంకర్

**నందిగామ సెప్టెంబర్27,ప్రభాతవార్త :** ఆశావర్కర్లకు ఉద్యోగ భద్రత కల్పిస్తూ పనికి తగిన వేతనం అందించి ప్రభుత్వం తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని టిపిసిసి ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్ డిమాండ్ చేశారు.బుధవారం నందిగామ మండల తహసీల్దార్ కార్యాలయం ముందు ఆశావర్కర్లు చేపట్టిన నిరవదిక సమ్మెను టిపిసిసి ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్ సందర్శించి సంఘీభావం తెలిపి మాట్లాడారు...బాలింతలు ,గర్భిణీలు మాత శిశువుల ఆరోగ్యం కోసం ఐసిడిఎస్ ఏర్పాటు చేసి 48 సంవత్సరాలుగా సేవలిందిస్తున్న ఆశావర్కర్లకు ఉద్యోగ భద్రత చేయకుండా అతి తక్కువ వేతనాలను అందిస్తూ వేధించడమేమిటని ప్రశ్నించారు.ఆశావర్కర్లకు పని భారం ఎక్కువై మానసికి ఇబ్బందులకు గురవడం చాల బాధకరమన్నారు.అంగన్‌వాడీ టీచర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. న్యాయబద్ధమైన హాక్కుల సాధన కోసం పోరాడుతున్న ఆశావర్కర్లకు,అంగన్‌వాడీ టీచర్లకు వారి సమస్యలు పరిష్కారమయ్యే వరకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని బరోసా ఇచ్చారు.సంఘీభావం తెలిపిన వారిలో నందిగామ కాంగ్రెస్ ఎంపిటిసి-2 కొమ్ము కృష్ణ,చిందం నర్సింహ్మా,మాజీ సర్పంచ్ కావలి కృష్ణ ,రాయికల్ శ్రీను,తడకల జంగయ్య,సత్యం సిఐటియు నాయకులు బీస సాయిబాబు తదితరులు ఉన్నారు.

## మంత్రి హరీష్‌రావు బహిరంగసభకు అంగన్‌వాడీల ఆటంకం

- ప్రసంగాన్ని అడ్డుకునేందకు ప్రయత్నించిన అంగన్‌వాడీ ఉద్యోగులు

**తాండూరు, సెప్టెంబరు 27, ప్రభాతవార్త :** రాష్ట్ర వైద్య ఆరోగ్య, ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు బహిరంగ సభలో అంగన్‌వాడీ ఉద్యోగులు ఆటంకం సృష్టించారు. బుధవారం వికారాబాద్ జిల్లా తాండూరులో జరిగిన బీఆర్ఎస్ బహిరంగ సభలో మంత్రి హరీష్‌రావుకు ఆటంకవ కలిగించారు. సభలో మంత్రి ప్రసంగిస్తుండగా అంగన్‌వాడీ ఉద్యోగులు వేదిక సమీపంలోకి ఒక్కసారిగా దూసుకువచ్చారు. బారికేడ్లను తొలగించి లోనికి వచ్చేందుకు ప్రయత్నించగా పోలీసులు, బీఆర్ఎస్ నేతలు అడ్డుకున్నారు. ఒక్క సారిగా సబావేధిక ప్రాంగణం వద్ద ఉద్రిక్త వాతావరణం నెలకొంది. తమ అంగన్‌వాడీ ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ.. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అయితే, మంత్రి హరీష్‌రావు వారిపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ తన ప్రసంగాన్ని కొనసాగించారు. తెలంగాణలో కేసీఆర్ రూ.13,600ఇస్తున్నారని.. గుజరాత్‌లో బీజేపీ ప్రభుత్వం ఆంగన్‌వాడీలకు రూ.6వేలు మాత్రమే ఇస్తుందని.. పక్కన సేడంలో కాంగ్రెస్ ప్రభుత్వం రూ.10వేలు మాత్రమే ఇస్తున్నారని గుర్తు చేశారు. తెలంగాణలో అంగన్‌వాడీలకు రూ.13,600 ఇస్తే అక్కడ ఎందుకు తక్కువ జీతాలు ఇస్తున్నారో బీజేపీ, కాంగ్రెస్ పార్టీలను నిలదీయాలని అంగన్‌వాడీలకు సూచించారు. ఈ విషయాన్ని అంగన్‌వాడీలు గుర్తించాలని తెలిపారు. తెలంగాణాలో ఇంత ప్రేమగా చూస్తున్న కేసీఆర్‌ను ఇలా అపహాస్యం చేయడం మంచిదికాదన్నారు. తప్పకుండా అంగన్‌వాడీలు, ఆశాల జీతాలు కూడా పెంచేది కేసీఆరే అని.. మళ్లీ ప్రభుత్వం వచ్చేదీ కేసీఆరే అని తెలిపారు.



సభావేధిక లోకి దూసుకువెళ్లేందుకు ప్రయత్నిస్తున్న అంగన్‌వాడీ ఉద్యోగులు.

## వచ్చే ఆదివారం మెడికల్ కాలేజీకి శంకుస్థాపన



మెడికల్ కాలేజీ ఏర్పాటుకు స్థల పరిశీలన చేస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

**కందుకూరు, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త:**
ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఔషధగరిలో ప్రభుత్వ మెడికల్ కళాశాల నిర్మాణానికి శ్రీకారం చుట్టింది. మండల పరిధిలోని మీర్ఖాన్‌పేట రెవెన్యూ పరిదిలోని సర్వేనెంబర్ 120 లో టిఎస్ఐఐసికి కేటాయించిన స్థలంలో 30 ఎకరాల భూమిని ప్రభుత్వ మెడికల్ కాలేజీ ఏర్పాటుకు, అదేవిదంగా అసుపత్రి నిర్మానానికి కేటాయించడం జరిగిందని జెడ్పిటిసి బొక్క జంగారెడ్డి, ఎఎంసి చేర్మెన్ ఎస్ సురేందర్‌రెడ్డి లు తెలిపారు. అధికారులతో కలిసి స్థలపరిశీలన చేశారు. అక్టోబర్ 1 న కాలేజీ భవనం నిర్మాణానికి శంకుస్తాన కార్యక్రమం జరుగుతుందని వారు తెలిపారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతు రాష్ట్ర విద్యాశాఖ మాత్యులు పి సబితాఇంద్రారెడ్డి నాయకత్వంలో ఈ ప్రాంతం అన్ని రంగాలలో ప్రగతి పథాన దూసుకుపోతున్నదని ఔషదనగరి ఏర్పాటుకు ఈ ప్రాంతంలో పెద్దమొత్తంలో భూసేకరణ జరిగిందన్నారు. అంతర్‌జాతీయ సంస్థలు పరిశ్రమల ఏర్పాటుకు ముదుకు వస్తున్నాయన్నారు. ఇప్పటికే అమేజాన్ సంస్థ పరిశ్రమను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సమీపంలోనే ఔషదనగరి భూనిర్వాసితులకు హెచ్చెండిఎ నిబందనలకు అనుగునంగా వెంచ్ ఏర్పాటు చేసిన ప్లాట్లు పంపినీకి సిద్దంగా ఉన్నాయన్నారు. దానివలన పెద్దకాలనీ ఏర్పాటు అవుతుందన్నారు. అదేవిదంగా మండల పరిదిలో లాకాలేజీ ఏర్పాటు జరిగిందని, మెట్రో రైలు కందుకూరు మండల పరిదిలోని ముచ్చర్లగుటు వరకు పరుగుపెట్టనున్నదని వారు తెలిపారు. రాష్ట్ర ముఖ్య మంత్రి కేసిఆర్ సహాయ సహకారాల వలన మంత్రి సబితారెడ్డి కృషివలన ఈ ప్రాంతం అన్ని రంగాలలో ప్రగతి పథాన నిలువనున్నదన్నారు. ఈ ప్రాంతంలోవైద్యకళాశాల, ఆధునాతనమైన అసుపత్రి ఏర్పాటు వనల అ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుతాయని పేద విద్యార్థులకు విద్యావకాశాలు అందుబాటులో ఉంటాయని ఈ ప్రాంత ప్రజలకు ఉపాది అవకాశాలు పెరుగు తాయని ఈ ప్రాంతం అన్ని రంగాలలో అభివృద్దిలో దూసుకుపోతుందని వారు తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్నసేవలకు ప్రజలు అండగా నిలవాలని కోరారు. ఈ సందర్భం గా మెడికల్‌కాలేజీకి స్తతల పరిశీలన కార్యక్రమంలో ఆర్డీఓ, సూరజ్‌కుమార్, తహసీల్దార్ గోపాల్ అయా గ్రామాల సర్పంచ్‌లు ఎంపిటిసిలు, నాయకులు పాల్గొన్నారు.

### దేశంలో ఎక్కడ లేని విధంగా రాష్ట్రం అభివృద్ధి



**తాండూరు టౌన్ సెప్టెంబర్27,ప్రభాతవార్త :**
దేశంలో ఎక్కడ లేని అభివృద్ధి తెలంగాణ మాత్రమే జరుగుతుందని మంత్రి హరీష్ పేర్కొన్నారు.బుదవారం వికారాబాద్ జిల్లా తాండూరులో 50 కోట్లతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్స వాలు,శంకుస్థాపనలు మంత్రి హరీష్ రావు చేశారు. తాండూరులో 25 కోట్లతో నిర్మించనున్న నర్సింగ్ కాలేజ్ భూమి పూజ,10.23 కోట్లతో విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణాలకు శంకుస్థాపన,10 కోట్లతో నూతన మార్కెట్ యార్డుకు భూమిపూజ, తాండూరులో 1.50 కోట్ల రూపాయలతో నిర్మించనున్న గ్రంథాలయ భవనకి భూమి పూజ చేశారు.అనంతరం తాండూరులో ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ప్రారంభించారు.అదేవిధంగా తాండూరు మతా శిశు ఆసుపత్రిలో కోటి 50 లక్షలతో నిర్మించిన దుకాణాల సముదాయం పేషంట్ అటెండెన్స్ వెయిటింగ్ హాల్ ప్రారంభోత్సం చేశారు.ఈ సందర్బంగా మంత్రి మాట్లాడుతూ.... తెలంగాణలో విద్య,వైద్యానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మంత్రి పట్నం మహేందర్ రెడ్డి, చేవెళ్ల ఎంపి రంజిత్ రెడ్డి,ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి,జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి,అదనపు కలెక్టర్లు రాహుల్ శర్మ,లింగ్యా నాయక్, తదితరులు పాల్గొన్నారు.

### నల్సార్‌ను సందర్శించిన డిజిపి అంజనీకుమార్



శామీర్‌పేటలోని నల్సార్ లా యూనివర్సిటీని రాష్ట్ర డిజిపి అంజనీకుమార్ సందర్శించటంతో నల్సార్ వైస్‌చాన్స్‌లర్ శ్రీకృష్ణదేవరావు సన్మానించిన దృశ్యం

**శామీర్‌పేట, సెప్టెంబరు 27, ప్రభాతవార్త**
శామీర్‌పేటలోని నల్సార్ లా యూనివర్సిటీని రాష్ట్ర డిజిపి అంజనీకుమార్ సందర్శించారు. బుధవారం శామీర్‌పేటలోని నల్సార్ లా యూనివర్సిటీలో జరిగిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. సమాజంలో పోలీస్ వ్యవస్థ పనితీరు–మార్పులు–ఛాలెంజెస్ పలు అంశాలపై న్యాయ విద్యార్థులను ఉద్దేశించి డిజిపి అంజనీకుమార్ ప్రసంగించారు. నల్సార్‌లో ఉదయం 9నుంచి 11గంటల వరకు విద్యార్థులకు అవగాహన కల్పించటానికి సమావేశంను నిర్వహించారు. నేరం, నేర స్వభావంపై సమగ్రమైన అవగాహనను న్యాయ విద్యార్థులు పెంచుకోవాల్సిన అవసరం ఉందని డిజిపి అంజనీకుమార్ సూచించారు. ఈ సందర్భంగ నల్సార్ లా యూనివర్సిటీని సందర్శించిన డిజిపి అంజనీకుమార్‌ను నల్సార్ వైస్‌చాన్స్‌లర్ ప్రొఫెసర్ శ్రీకృష్ణదేవరావు సన్మానించారు. నల్సార్ వైస్‌చాన్స్‌లర్ శ్రీకృష్ణదేవరావు స్వాగతించగ, ప్రొఫెసర్ డాక్టర్ కెవికె శాంతి దన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు డైరెక్టర్ సైబర్‌లాస్ అండ్ సైబర్ ఫోరెన్సిక్ సెంటర్ వారు, నల్సార్ న్యాయ విద్యార్థులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### అనాధ ఆశ్రమంలో అన్నదానం



జగ్గంగూడలోని వికలాంగుల,వృద్ధుల అనాధ ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించిన మాజీ ఎంపిపి బి.చంద్రశేఖర్‌యాదవ్, సోదరులు సుభాష్‌యాదవ్,రాజుయాదవ్,తదితరుల దృశ్యం

**శామీర్‌పేట, సెప్టెంబరు 27, ప్రభాతవార్త**
జగ్గంగూడలోని ఓంఫర్ డిజిబుల్డ్ ఓల్డేజ్ హోమ్‌లో అభిషేక్ యాదవ్ మొదటి వర్ధంతి సందర్భంగ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. మూడుచింతలపల్లి మండలంలోని జగ్గంగూడ గ్రామపరిధిలోని ఓంఫర్ డిజిబుల్డ్ ఓల్డేజ్ హోమ్‌లో కుమారుని అభిషేక్ యాదవ్ జ్ఞాపకార్థం కుటుంబ సభ్యులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అభిషేక్ యాదవ్ మొదటి వర్ధంతిని పురస్కరించుకుని ఆయన కుటుంబ సభ్యులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అభిషేక్ యాదవ్ చిత్రపటానికి పూలమాల వేసి కుటుంబ సభ్యులు స్మరించుకున్నారు. పేదలను ఆదుకుంటున్న ఆశ్రమం వారిని అతని కుటుంబ సభ్యులు అభినందించారు. ఈ కార్యక్రమంలో అతని తండ్రి బి.సుభాష్‌యాదవ్, బాబాయ్‌లు మాజీ ఎంపిపి బి.చంద్రశేఖర్‌యాదవ్, కౌన్సిలర్ బి.రాజుయాదవ్, వారితో పాటు ఆనంద్‌యాదవన, రాజుయాదవ్, ప్రశాంత్‌యాదవ్,టిల్లుయాదవ్, తదితరులు పాల్గొన్నారు.

**సిఎంఆర్‌ఎఫ్ పథకం పేదవాడికి అండ : జడ్పిటిసి జంగారెడ్డి**

**కందుకూరు, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త:** కేసిఆర్ నాయకత్వంలోని బిఆర్ఎస్ ప్రభుత్వం పేదవాడికి సిఎంఆర్ఎఫ్ పథకం ద్వారా ఆరోగ్య బరోసా కల్పిస్తుందని ప్రభుత్వం అందిస్తున్న ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కందుకూరు జెడ్పిటిసి బొక్క జంగారెడ్డి సూచించారు. గురువారం మండల పరిదిలోని పులిమామిడి గ్రామానికి చెందిన ఏ పార్వతమ్మ, కె యాదమ్మలు అనారోగ్యంతో బాదపడుతు వైద్యసేవలకు పెద్దమొత్తంలో ఖర్చు చేసుకోగా ఆర్థికంగా సమస్యలు ఎదుర్కోవడం జరిగిందన్నారు. ఈవిషయాన్ని స్థానిక శాససభ్యులు రాష్ట్ర విద్యాశాఖమాత్యులు పి.సబితాఇంద్రారెడ్డి దృష్టికి తీసుకు వెళ్లగామంత్రి సానుకూలంగా స్పందించి బాధితులకు సిఎంఆర్ఎఫ్ సహాయానికి నివేదించడం జరిగింది.ఈ సందర్బంగా ఎ పార్వతమ్మకు రూ 42 వేలరూపాయలు, కె యాదమ్మకు రూ. 60 వేల చొప్పున సిఎంఆర్ఎఫ్ నిధులు మంజూరి అయినాయి. ఆ చెక్కులను బుదవారం లబ్దిదారులకు అందజేశారు ఈ సందర్బంగా అయన మాట్లాడుతు ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజలుసద్వినియోగం చేసుకుని ఆర్థికంగా ఎదగాలని పిలుపునిచ్చారు.

### రేపు ఉమ్మడి జిల్లా స్థాయి లాన్‌టెన్నిస్ టోర్నమెంట్

**ఘట్‌కేసర్, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త:**
ఈనెల 29న ఉమ్మడి రంగారెడ్డి జిల్లా స్థాయి లాన్‌టెన్నిస్ టోర్నమెంట్, ఎంపికలు నిర్వహించనున్నట్లు జిల్లా క్రీడల ఆర్గనైజింగ్ సెక్రటరీ వినోద్‌కుమార్ తెలిపారు. సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలో శుక్రవార జరిగే అండర్–14, అండర్–17 బాలురు, బాలికల లాన్‌టెన్నిస్ పోటీలలో పాల్గొనే క్రీడాకారులు ఎలిజబిలిటీ ఫామ్, స్కూల్ బోనాఫైడ్, తతాధార్‌కార్డు, గత సంవత్సరం రిపోర్ట్ తీసుకొని ఉదయం 7 గంటలకు స్టేడియంలో రిపోర్ట్ చేయాలని ఆయన సూచించారు. ర ంగారెడ్డి, వికారాబాద్, మేడ్చల్‌జిల్లాకు చెందిన క్రీడాకారులు పోటీలకు హాజరు కావాలని ఉత్తమ ఆటతీరును ప్రదర్శించి వారిని రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక చేస్తారని వివరాలకు ఇంచార్జ్ చెన్నక్రిష్ణారెడ్డి సెల్ 9848629132, 8374461481లకు సంప్రదించాలని ఆయన సూచించారు.

### పారిశుద్ధ్య సేవకుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటాం : చైర్‌పర్సన్ మంజుల



పారిశుద్య కార్మికులను హెల్త్ కిట్లను పంపిణీ చేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ చిగుళ్ళప్లి మంజుల

**వికారాబాద్,సెప్టెంబర్ 27, ప్రభాతవార్త:**
మున్సిపల్ పరిధిలో నిరంతరం శ్రమిస్తూ పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో ప్రధాన పాత్ర పోషిస్తున్న పారిశుద్ధ్య కార్మికుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం జరుగుతుందని వికారాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ చిగుళ్లపల్లి మంజుల అన్నారు. బుధవారం స్వచ్ఛతా హి సేవా కార్యక్రమంలో భాగంగా వికారాబాద్ మున్సిపల్ లో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులు (సఫాయిమిత్ర శానిటేషన్ వర్కర్లకు) వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. హెల్త్ క్యాంప్ తో పాటు ప్రధాన్ మంత్రి సురక్ష భీమా యోజన పథకం కింద మున్సిపాలిటీలో పని చేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు రూ.2 లక్షల భీమా చేయించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మంజుల మాట్లాడుతూ, పట్టణం పరిశుభ్రంగా ఉంటేనే ప్రజలందరు ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. అందరూ ఆరోగ్యంగా ఉంటున్నారంటే మున్సిపల్ కార్మికుల కృషి ఉందని తెలిపారు. వారు జీతానికి పని చేసే వారిగా చూడకుండా..మన ఆరోగ్యాలను కాపాడే వ్యక్తులుగా వారిని చూడాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జాకీర్ అహ్మద్, శానిటేషన్ ఇన్స్పెక్టర్ మొహీనోద్దీన్, వైద్యులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## అనధికారికంగానే మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకారోత్సం

**- కార్యదర్శి రాకముందే ప్రమాణ స్వీకారం చేయించిన నాయకుడు - అసహనం వ్యక్తం చేస్తున్న పార్టీ శ్రేణులు**



ప్రమాణ స్వీకారం చేస్తున్న కమిటీ సభ్యులు

**తాండూరు, సెప్టెంబరు 27, ప్రభాతవార్త :**
వికారాబాద్ జిల్లా తాండూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం అనధికారికంగానే కొనసాగింది. మార్కెట్ కమిటీ కార్యదర్శి రాకముందే నాయకులు ప్రమాణ స్వీకారం ముగించారు. మంత్రి సమక్షంలోనే మార్కెట్ కమిటీ నూతన కార్యవర్గం చేత అనధికారికంగా ఓ నేత ప్రమాణ స్వీకారం చేయించడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. బుధవారం తాండూరు పట్టణంలోని విలియమూన్ మైదానంలో బీఆర్ఎస్ బహిరంగ సభ నిర్వహించారు. ఈ వేదికగానే మార్కెట్ కమిటీ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం కొనసాగుతుందని ప్రకటించారు. స్థానిక ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర వైద్య ఆరోగ్య, ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు, రాష్ట్ర సమాచార, పౌర సంబంధాలు, గనులు, భూగర్భ వనరుల శాఖ మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి, చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు రంజిత్‌రెడ్డి, వికారాబాద్ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ తదితరులు హజరయ్యారు. ఈ సభావేదికపై మంత్రుల సమక్షంలో మార్కెట్ కమిటీ కార్యవర్గం ప్రమాణ స్వీకరాం చేయించేందకు ఏర్పాట్లు చేశారు. అయితే, మార్కెట్ కమిటీ ప్రత్యేక శ్రేణి కార్యదర్శి రాకముందే ప్రమాణ స్వీకారం ముగించారు. స్వయాన ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డికి బాబాయి అయిన, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు శ్రీశైల్‌రెడ్డి కార్యవర్గం చేత ప్రమాణ స్వీకారం చేయించారు. అయితే, వెంటనే మార్కెట్ కమిటీ కార్యదర్శి వేదికపైకి రావడంతో మరో నాయకుడు ప్రమాణ స్వీకారం ముగిసిపోయింది. మీరు వెళ్ల వచ్చు అంటూ కార్యదర్శికి చెప్పడం విమర్శలకు తావిస్తుంది. ఈ విషయంపై పలువురు పార్టీ శ్రేణులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు.

### సంఘ సభ్యులు సహకరిస్తేనే సొసైటి అభివృద్ధి సాధ్యం
### -పిఏసిఎస్ చైర్మన్ లక్ష్మారెడ్డి



మాట్లాడుతున్న చైర్మెన్ పి.లక్ష్మారెడ్డి

**పెద్దేముల్, సెప్టెంబరు 27, ప్రభాతవార్త:**
సంఘ సభ్యులు సహకరిస్తేనే సొసైటి అభివృద్ధి సాధ్యమని మాజీ డిసిసిబి చైర్మెన్, ప్రస్తుత పిఏసిఎస్ చైర్మెన్ పి.లక్ష్మారెడ్డి అన్నారు. బుదవారం పెద్దేముల్ మండలంలోని తట్టెపల్లి సొసైటిలో నిర్వహించిన సర్వసభ్య సమావేశానికి పి.లక్ష్మారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్బంగా పి.లక్ష్మారెడ్డి మాట్లాడుతూ తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లిస్తేనే సంఘ అభివృద్ధి సాధ్యమని అన్నారు. ప్రభుత్వం ద్వారా ఎటువంటి సమాచారం వచ్చిన రైతులకు ఎప్పటికప్పుడు తెలియజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మెన్ అంజయ్య, డైరెక్టర్లు ఉప్పరి మల్లేషం, మంకాల నరేందర్, శంకర్, సుక్కమ్మ, శ్రీరామ్, మాజీ చైర్మెన్ నారాయన్ గౌడ్, సీఈఓ రాజమౌళి, సొసైటి సిబ్బంది జగదీష్, రాములు తదితరులు పాల్గొన్నారు. అసైన్డ్ భూములపై రుణాలు ఇవ్వాలి : – ఇంతవరకు అసైన్డ్ భూములుపై పంట రుణాలు ఇచ్చి ఇప్పుడు ఎందుకు ఇవ్వడంలేదని రైతులు ఆనందం, బందెప్ప, జగన్, నర్సిములు ఆందోళన వ్యక్తంచేశారు. సంవత్సరాల తరబడి ప్రభుత్వ భూములను సాగుచేసుకుంటున్నామని, అట్టి భూములపై పంట రుణాలు ఇచ్చి ఇప్పుడు ఇవ్వకుంటే తమ పరిస్థితి ఎందని ప్రశ్నించారు. స్పందించిన చైర్మెన్ పి.లక్ష్మారెడ్డి అసైన్డ్ భూములపై రుణాల విషయంలో ప్రభుత్వానికి నివేదిక అందిస్తామని అన్నారు.

### కాంగ్రెస్‌కు పట్టం కట్టడానికి ప్రజలు సిద్ధం
**-మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పెండ్యాల ప్రవీన్ కుమార్**

**పెద్దేముల్, సెప్టెంబరు 27, ప్రభాతవార్త:** రానున్న ఎన్నికలలో కాంగ్రెస్‌కు పట్టం కట్టడానికి ప్రజలు సిద్దంగా ఉన్నారని మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పెండ్యాల ప్రవీన్‌కుమార్ గుప్తా అన్నారు. బుదవారం పెద్దేముల్ మండలం గాజీపూర్‌లో గ్రామ కమిటి అధ్యక్ష, కార్యదర్శులుగా పి.ప్రకాష్‌రెడ్డి, యండి రియాజ్ (చోటు), కె.అనిల్, జె.గోపాల్, బూత్ కమిటి సభ్యులుగా జె.కిష్టప్ప, బి.నర్సిములు, కె.రవిందర్, యండి నిజాముద్దిన్‌లను ఎన్నుకున్నారు. ఈ సందర్బంగా ప్రవీన్‌కుమార్ మాట్లాడుతూ సుస్థిర పాలన అందించడం కాంగ్రెస్‌కే సాధ్యమని అన్నారు. కార్యకర్తలు కలిసి కట్టుగా కృషిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు న్యాయవాది ఎల్లారెడ్డి, మండల కోఆప్షన్ సభ్యులు నసీర్ తదితరులు పాల్గొన్నారు.

### కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ బిబ్లాక్ అధ్యక్షుడిగా మహేశ్‌గౌడ్

**ఘట్‌కేసర్, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త:**
కాంగ్రెస్‌పార్టీ మేడ్చల్ నియోజకవర్గం బిబ్లాక్ అధ్యక్షులుగా వేముల మహేశ్‌గౌడ్ తిరిగి నియమితులయ్యారు. ఈమేరకు టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేశ్‌కుమార్‌గౌడ్ ఆయన నియామకపు ఉత్తర్వులు జారీ చేశారు. తెలంగాణ రాష్ట్రంలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి ఏ, బి బ్లాకుల అధ్యక్షులను అధిష్టానం నియమించింది. ఘట్‌కేసర్ మండలం ఘణాపూర్ గ్రామానికి చెందిన మహేశ్‌గౌడ్ అందిస్తున్న సేవలను గుర్తించి మరోసారి ఆయనను మేడ్చల్ బిబ్లాక్ అధ్యక్షులుగా నియమించినట్లు తెలిపారు. గతంలో ఆయన మేడ్చల్ ఓబీసీ సెల్ చైర్మన్‌గా, ఘట్‌కేసర్ మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులుగా పనిచేసి పలు హోదాలో పార్టీ బతోపేతం కోసం కృషి చేశారు. తనకు తిరిగి బిబ్లాక్ బాధ్య తలు అప్పగించిన టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి, ఎంపీ కొమటిరెడ్డి వెంకట్‌రెడ్డిలకు మహేశ్‌గౌడ్ కృతజ్ఞతలు తెలియజేశారు. కాగా మేడ్చల్ బిబ్లాక్ అధ్యక్షులుగా మహేశ్ గౌడ్‌ను తిరిగి అధిష్టానం నియమించడం పట్ల ఘణాపూర్ సర్పంచ్ బద్దం గోపాల్‌రెడ్డి హర్షం వ్యక్తం చేశారు.

### వైద్య బృందానికి ట్రాన్‌స్టాన్ పురస్కారం

శామిర్‌పేట సెప్టెంబర్27,ప్రభాతవార్త : చెన్నైలోని కావేరి ఆసుపత్రికి చెందిన గుండె మరియు ఊపిరితిత్తుల మార్పిడి బృందానికి తమిళనాడు స్టేట్ ట్రాన్స్‌ప్లాంట్ అథారిటీ(ట్రాన్‌స్టాన్)ప్రతిష్టాత్మక అవార్డును అందజేసింది.గుండె మరియు ఊపిరితిత్తుల మార్పిడిలో అంతిమంగా అసంఖ్యాకమైన గ్రహీతల జీవితాలను రక్షించి,మెరుగుపరచడంలో అద్భుతమైన విజయానికి బృందం కనబరిచిన అసమానమైన అంకితభావం,నైపుణ్యానికి ఈ విశిష్టమైన గుర్తింపు ఒక నిదర్శనం.ఎన్నో సంవత్సరాలుగా,ఈ బృందం అవయవ మార్పిడి ప్రక్రియాలలో అత్యుత్తమ ఫలితాలను నిలకడగా సాధించింది.

### విద్యుత్ సమస్యల పరిష్కారానికి కృషి: సర్పంచ్



ఘణాపూర్ పవర్‌గ్రిడ్ వద్ద విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను ప్రారంభిస్తున్న సర్పంచ్ గోపాల్‌రెడ్డి

**ఘట్‌కేసర్, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త:**
ప్రజలు ఎదుర్కొంటున్న కరెంట్ సమస్యలను అధికారుల ద్వారా పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని ఘణాపూర్ సర్పంచ్ బద్దం గోపాల్‌రెడ్డి అన్నారు. ఘణాపూర్ పంచాయతీ 5వ వార్డులోని పవర్‌గ్రిడ్ మందు కాలనీ ప్రజల కోసం నూతనంగా ఏర్పాటు చేసిన 100 కెవి విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను ఆయన కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. కాలనీలో ట్రాన్స్‌ఫార్మర్ లేక లోఓల్టేజీ, న్యూటల్ సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతుండటంతో ఎస్‌పిడిసిఎల్ అధికారులతో చర్చించి నూతన ట్రాన్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేయించామని సర్పంచ్ తెలిపారు. ఈకార్యక్రమంలో వార్డు సభ్యురాలు వేముల శోభ, మేడ్చల్ బిబ్లాక్ అధ్యక్షులు వేముల మహేశ్‌గౌడ్, కాలనీవాసులు వేముల జంగయ్య, సిల్వేరు మన్మథరావు, ముస్కు పాపిరెడ్డి, చంద్రయ్య, వెంకటేశ్, సిబ్బంది పాల్గొన్నారు.

### వెంకటాపూర్‌లో అక్రమ రేకులషెడ్ల కూల్చివేత

**ఘట్‌కేసర్, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త:**
హెచ్‌ఎండిఏ, గ్రామపంచాయతీ అనుమతి లేకుండా నిర్మాణాలు చేపడుతే కఠిన చర్యలు తప్పవని ఘట్‌కేసర్ ఎంపిఓ నందకిషోర్ హెచ్చరించారు. ఘట్‌కేసర్ మండలం వెంకటాపూర్ పంచాయతీ పరిధిలో బుధవారం అక్రమంగా వెలిసిన షెడ్లను కూల్చీవేశారు. జాతీయరహదారి పక్కన సర్వేనంబర్ 795 లోని స్థలంలో యాజమానులు ఏలాంటి అనుమతి తీసుకోకుండా అక్రమంగా ఇనుప షెడ్లు ఏర్పాటు చేసి దుకాణాలకు అద్దెకు ఇచ్చే ందుకు ప్రయత్నిస్తున్నారు. షెటర్లు వేయడంతో గమనించిన వెంకటాపూర్ గ్రామకార్యదర్శి లింగారెడ్డి ఇటీవల నోటీసులు జారీ చేసినప్పటికి పట్టించుకోకుండా కట్టడాలు చేస్తుండటంతో ఆయన ఉన్నత స్థాయి అధికారులకు సమాచారం ఇచ్చారు. ఈమేరకు ఘట్‌కేసర్ ఎంపిఓ నందకిషోర్, చౌదరిగూడ, వెంకటాపూర్ గ్రామ కార్యదర్శులు శశికుమార్, లింగారెడ్డి, బిల్‌కలెక్టర్లు రమేశ్, మాధవిలు చేరుకొని జేసీబీ యంత్రంతో అక్రమ షెడ్లను ధ్వంసం చేయించారు. దీంతో షెడ్ల నిర్వహకులు అధికారులను అడ్డుకునే ప్రయత్నం చేసినప్పటికి రేకులను కూల్చీవేశారు. అక్రమంగా నిర్మాణాలు చేస్తే చట్టపరంగా తగిన చర్యలు తీసుకుంటామని వారు స్పష్టం చేశారు.



జాతీయరహదారి పక్కన అక్రమ షెడ్లు కూల్చీవేయిస్తున్న ఘట్‌కేసర్ ఎంపిఓ నందకిషోర్, గ్రామకార్యులు లింగారెడ్డి, శశికుమార్

### నేడు కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ..మంత్రి రాక

**ఘట్‌కేసర్, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త:**
ఘట్‌కేసర్‌లోని మేడ్చల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం కళ్యాణలక్ష్మి, షాదీముభారక్ చెక్కులను పంపిణీ చేయనున్నట్లు ఘట్‌కేసర్ తహశీల్దార్ కృష్ణ తెలిపారు. ఘట్‌కేసర్ మున్సిపల్ యంనంపేట్ చౌరస్తాలోని ఎమ్మెల్యే క్యాంపాసీస్‌లో ఉదయం 10:30 గంటలకు జరిగే కార్యక్రమంలో రాష్ట్ర కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి చేతుల మీదుగా కెఎల్, ఎస్ఎం లబ్దిదారులకు చెక్కులను అందజేస్తారని తెలిపారు. ఘట్‌కేసర్, పోచారం మున్సిపాలిటీలు, ఘట్‌కేసర్ మండలానికి చెందిన లబ్దిదారులకు చెక్కులను పంపిణీ చేస్తామని సంబంధిత ప్రజాప్రతినిధులు హాజరు కావాలని తహశీల్దార్ కృష్ణ కోరారు.

### ఉచిత కంటివైద్య శిబిరం అభినందనీయం : సర్పంచ్ ఆదిలక్ష్మీ



ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న సర్పంచ్ ఆదిలక్ష్మీ

**కొందుర్గు, సెప్టెంబర్ 27, (ప్రభాతవార్త) :**
గ్రామీణ ప్రాంతాల్లో నేత్రల ఇబ్బంది పడుతున్న పేద ప్రజల కోసం షాద్‌నగర్‌లోని వేనిషియా కంటి ఆసుపత్రి యాజమాన్యం వారు కొందుర్గులో ఉచిత నేత్ర వైద్య శిబిరం ఏర్పాటు చేయుటము అభినందనీయమని స్థానిక సర్పంచి కావలి ఆదిలక్ష్మీ అన్నారు. బుధవారం స్థానిక గ్రామ పంచాయతీలో ఏర్పాటు చేసిన ఉచిత నేత్ర వైద్య శిబిరానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరై వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ కావలి యాదయ్య, సీనియర్ పాత్రికేయులు బండి లక్ష్మీనారాయణ, కందుకమల కృష్ణయ్యగౌడ్,, డాక్టర్ స్వాతి పంచాయతీ కార్యదర్శి బాలయ్య పాల్గొన్నారు.

**59 మందికి పరీక్షలు : డాక్టర్ రాధిక**

కొందుర్గులో బుధవారం నిర్వహించిన నేత్ర శిబిరంకు 59 మంది రాగా వారికి పరీక్షలు చేసి ఉచితంగా మందులు ఇచ్చామని ఆపరేషన్ అవసరమున్న వారిని వేనిషియా ఆసుపత్రికి రావాలని సూచినట్లు డాక్టర్ రాధిక తెలిపారు.

### పేద విద్యార్థి పై చదువులకు ఆర్థిక సహాయం



ఆర్థిక సహాయం అందజేస్తున్న సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి

**కడ్తాల్, సెప్టెంబరు 27 ప్రభాతవార్త :**
కడ్తాల్ మండలం చల్లపల్లి గ్రామ పంచాయతీకి చెందిన సాక్షి అనే విద్యార్థి పై చదువుల కోసం ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న విషయం కార్యకర్తల ద్వారా తెలుసుకున్న ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి బుధవారం పట్టణంలోని ఐక్యత ఫౌండేషన్ కార్యాలయంలో విద్యార్థి కుటుంబ సభ్యులకు రూ. 20 వేల ఆర్థిక సహాయం అందించి చేయూతనందించారు. విద్యా, ఉపాధి, వైద్యమే లక్ష్యంగా తానెప్పుడూ సహాయం చేసేందుకు ముందుంటానని చెప్పారు. కుటుంబ ఆర్థిక పరిస్థితులు విద్యార్థుల చదువులకి అడ్డు కాకూడదనే ఉద్దేశంతో ముందుకు సాగుతూ సహాయ సహకారాలు అందిస్తున్నానని తెలిపారు. నియోజకవర్గంలో ప్రతి పేద విద్యార్థికి అండగా ఉంటానని ఈసందర్బంగా భరోసా కల్పించారు.కార్యక్రమంలో శేఖర్‌రెడ్డి, లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.

### ప్రతి రైతుకు రుణమాఫీ చేయాలంటు ప్రజాసంఘాల డిమాండ్



పోటోరైటప్: వినతిపత్రం అందజేస్తున్న ప్రజాసంఘాల నాయకులు

**బోంరాస్‌పేట్, సెప్టెంబరు 27, ప్రభాతవార్త:**
ఎలాంటి షరతులు లేకుండా ఏకకాలంలో ప్రతిరైతుకు రుణమాఫి చేయాలంటు ప్రజాసంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు బుదవారం మండల తహసిల్దార్ వెంకటేష్, బ్యాంకు మేనేజర్ సతీష్‌కు మెమోరండంను అందజేశారు. ఈ సందర్భంగా ప్రజాసంఘాల నాయకులు చంద్రయ్య,సూర్యనాయక్, లక్ష్మయ్య, వెంకటయ్య, చెన్నయ్య, బసయ్య,బాలయ్య, ఆనందం, నర్సిములు హన్మయ్య మాట్లాడుతూ ప్రతిరైతుకు రుణమాఫీ వర్తించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, లేనిచో పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని హెచ్చరించారు.

### పెద్దేముల్‌లో రూ.26 వేలకు వినాయకుడి లడ్డు వేలం



పెద్దేముల్‌లో వినాయక లడ్డును దక్కించుకున్న ఉప్పరి రవిందర్

**పెద్దేముల్, సెప్టెంబరు 27, ప్రభాతవార్త:**
పెద్దేముల్ మండల కేంద్రంలోని శివాజీ నగర్ హనుమాన్ మందిర్ దగ్గర ప్రతిష్టించిన గణనాథుడి లడ్డు వేలం పాటంలో రూ. 26 వేలకు ఉప్పరి రవిందర్ కైవసం చేసుకున్నాడు. ఈ సందర్భంగా ఆనందచారి మాట్లాడుతూ తొమ్మిది రోజుల పాటు పూజలందుకున్న గణనాథుడి లడ్డు వేలంపాటలో దక్కించుకోవడం అదృష్టమని అన్నారు. గణనాథుడి ఆశీస్సులు వారికి పుష్కలంగా ఉంటాయని ఆకాంక్షించారు. తొమ్మిది రోజుల పాటు పూజలు నిర్వహించిన గణనాథుడిని మంగళవారం నిమజ్జనం చేశారు.

### తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించాలి
### -మేనెజింగ్ డైరెక్టర్ అరుణ్ కుమార్

**పెద్దేముల్, సెప్టెంబరు 27, ప్రభాతవార్త:**
రైతులు తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించాలని మేనెజింగ్ డైరెక్టర్ అరుణ్ కుమార్ అన్నారు. బుదవారం పెద్దేముల్ మండల కేంద్రంలోని ఎప్ఎస్‌సిఎస్‌లో నిర్వహించిన సర్వసభ్య సమావేశానికి అరుణ్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్బంగా అరుణ్ కుమార్ మాట్లాడుతూ ఇప్పటి వరకు 50 శాతము రుణమాఫి వర్తించిందని, మిగతా 50 శాతము ఈ నెల 30 వరకు రానుందని, అందుకు రైతులు ఎవరు కూడా ఆందోళన చెందనవసరంలేదని అన్నారు. సంఘ సభ్యులు సహకరిస్తేనే సొసైటి అభివృద్ది సాధ్యమని అన్నారు. సకాలంలో రుణాలు చెల్లించిన రైతులకు పావల వడ్డి వర్తిస్తుందని, సంవత్సరాము దాటితే రుపాయి వడ్డి వర్తిస్తుందని అన్నారు. డైరెక్టర్ ఎస్.నారాయన్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి ఎటువంటి సమాచారం వచ్చిన రైతులకు ఎప్పటికప్పుడు సమాచారం ఇచ్చె బాధ్యత సొసైటి సిబ్బందిపై ఉందని అన్నారు. వారం రోజుల్లోపు రుణమాఫి రాకుంటే పాలకవర్గం ద్వారా చర్చించి ఉన్నతాధికారులకు నివేదిక అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్‌చైర్మెన్ రాజశేఖర్, డైరెక్టర్లు గోపాల్, దస్తప్ప, పద్మమ్మ, బండపల్లి సర్పంచ్ రమేష్, పెద్దేముల్ మాజీ సర్పంచ్ కిషన్‌రావు, సొసైటి మేనేజర్ మురళిగౌడ్, సిబ్బంది ఫయాజ్, పెంటప్ప, మాణెప్ప,రైతులు సంజయ్యగౌడ్, విఠోభా తదితరులు పాల్గొన్నారు.

**వినియోగదారులకు స్థానికీకరించిన అనుభవాన్ని అందిస్తుంది**

శంషాబాద్ సెప్టెంబర్27,ప్రభాతవార్త : ఇండస్ యాప్ స్టోర్ డెవలపర్ ప్లాట్‌ఫారంను ఆవిష్కరిస్తున్నట్లు ఫోన్ పే ప్రకటించింది.ఈ ఆవిష్కరణ ద్వారా సెల్ఫ్ సర్వ్ డెవలపర్ ప్లాట్‌ఫారం ఇండస్ యాప్ స్టోర్‌ను ఉపయోగించి తమ యాప్‌లను రిజిస్టర్ చేసుకుని, అప్‌లోడ్ చేసుకోవాలని ఇండస్ యాప్ స్టోర్ అన్ని ఆండ్రాయిడ్ యాప్ డెవలపర్లను ఆహ్వానిస్తోంది.ఈ యాప్‌లు త్వరలో ప్రారంభించనున్న మేడ్ ఇన్ ఇండియా ఇండస్ యాప్ స్టోర్‌లో లిస్ట్ చేయబడతాయి ఇవి కస్టమర్ల కోసం పూర్తిగా 12 భాషల్లో స్థానికీకరించిన అనుభవాన్ని అందించనుంది.

# అందరి విఘ్నాలు తొలగాలి

**-తాటిగడ్డ తండాలో అన్నదానం చేసిన విజయ్ నాయక్**



తాటిగడ్డ తండాలో వినాయకుని పూజల్లో పాల్గొన్న బిఆర్ఎస్ నాయకులు

**నందిగామ సెప్టెంబర్27,ప్రభాతవార్త :**
అందరి విఘ్నాలు తోలిగి,సుఖ సంతోషాలతో ఉండేలా దీవించమని బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు జెట్టావత్ విజయ్ నాయక్ వినాయకునికి పూజలు చేసి భక్తులకు అన్నదానం చేశారు.నందిగామ మండలం తాటిగడ్డ తండాలో నిర్వహించిన పూజ కార్యక్రమానికి సర్పంచ్ జెట్టావత్ రాజు నాయక్‌తో పాటు పలువురు రాజకీయ ప్రముఖులు ,ప్రజాప్రతినిధులు ,బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు హాజరైయ్యారు.ఈ సందర్భంగా విజయ్ నాయక్ మాట్లాడుతూ... ప్రజలంతా సుభిక్షంగా ఉండాలంటే వినాయకుని దీవెనలు ఉండాలని,అందుకే ముందు పూజలు వినాయకుడికి చేయడం సంప్రధాయంగా వస్తుందన్నారు.ఈ పూజల్లో జెట్టావత్ రాందాసు నాయక్, ఆనంద్ నాయక్,తుల్జా కిషన్,గోజ్యాం,దర్మా,పాత్లవత్ కిషన్,విస్లావత్ గోపాల్,గోవు రవి కుమార్,లింబ్యా,శ్రీను నాయక్,గణేష్, చందర్,గబ్రు,తోట అంజయ్య,సోమ్లా నాయక్,లక్ష్మణ్ నాయక్, సురేందర్,ఆవుల ఆంజనేయులు,తదితరులు పాల్గొన్నారు.

## సిడితండా నూతన గ్రామపంచాయతీ రెడి

**-ఎమ్మెల్యేను కలిసిన గులాభీ నేతలు**

**-ప్రారంభోత్సవానికి ఆహ్వానం పలికిన వైనం**



ఎమ్మెల్యే అంజయ్య యాదవ్‌ను కలిసిన బీఆర్ఎస్ నాయకులు

**నందిగామ సెప్టెంబర్27,ప్రభాతవార్త :**
నందిగామ మండలం చాకలిధని గుట్ట తండా సర్పంచ్ జెట్టావత్ రాజు నాయక్ ఆధ్వర్యంలో బుధవారం పలువురు బీఆర్ఎస్ నాయకులు ఎమ్మెల్యే వై.అంజయ్య యాదవ్‌ను కలిశారు.ఎమ్మెల్యే ప్రత్యేక నిధులుతో నిర్మించిన నూతన గ్రామపంచాయతీ కార్యాలయ భవనం ప్రారంభోత్సవం సందర్భంగా పెద్దాయనతో చర్చించినట్లు చెప్పారు.వచ్చేనెల అక్టోబర్3వ తేదిన ఖరారు చేశారు.ఇదే రోజున సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ దేవాలయం నుండి కొత్త గ్రామపంచాయతీ వరకు సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులను ఎమ్మెల్యే ప్రారంభిస్తారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమానికి మంత్రితోపాటు రాజకీయ ప్రముఖులు హాజరవుతున్నట్లు బీఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు పాత్లవత్ కిషన్ నాయక్ వెల్లడించారు.ఎమ్మెల్యేను కలిసిన వారిలో జెట్టావత్ రాందాస్ నాయక్,తులసిరాం చౌహాన్,జెట్టావత్ జాంప, విస్త్రావత్ గోపాల్ ,వార్డుమెంబర్ శ్రీను నాయక్,మెగావత్ రవి నాయక్,తులసిరాం,మెగావత్ మల్లేష్,విస్లావత్ హారి,విస్లావత్ భాస్కర్ పవర్,మేగావత్ సీతారాం,తదితరులున్నారు.

## ఉపాధ్యాయులు అంకితభావతంతో పనిచేయాలి

**-చేవెళ్ల ఎంపిపి మల్గారి విజయలక్ష్మీ సూచన**



చేవెళ్ల మండల పరిషత్ కార్యాయలంలో ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించిన చేవెళ్ల ఎంపిపి మల్గారి విజయలక్ష్మీ

**చేవెళ్ళ, సెప్టెంబరు 27, ప్రభాతవార్త**
ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేయాలని, ఉపాధ్యాయులు దేశ భవిష్యత్తును తరగతి గదులలోనే నిర్మితమౌతుందని చేవెళ్ల ఎంపిపి మల్గారి విజయలక్ష్మి సూచించారు.బుదవారం చేవెళ్ల మండల పరిషత్ కార్యాలయంలో జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ దినోత్సవంను పురస్కరించుకుని ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన ఉపాధ్యాయులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈసందర్బంగా చేవెళ్ల ఎంపిపి మల్గారి విజయలక్ష్మి మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల పిల్లఉ ప్రభుత్వ పాఠశాలో విద్య అభ్యసిస్తున్నారని, వారిని ఉత్తమపౌరులుగా తీర్చిదిద్దాల్సిన బాద్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు.చేవెళ్ల సర్పంచ్ బండారి శైలజ మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగిఉన్న అంతర్గత శక్తులను వెలికితీయాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు తెలివైన వారన్నారు.మండల విధ్యాధికారి అక్బర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో గుణాత్మకమైన విద్యను అందిస్తున్నామన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల కోసం ప్రభుత్వం నాణ్యమైన విద్యను అందిస్తుందన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయుడు ఖాజా పాషా, అక్బర్,గణేష్,లాలయ్య,శ్రీనివాస్‌రెడ్డి, శ్రీనివాస్, యాదగిరి, మునీర్ పాషా, శివానందం, దయానందం, సత్తయ్య, వినోద్, వెంకటేష్, రాజశేఖర్,లక్ష్మి నారాయణ, రాంచదర్ పాల్గోన్నారు.

## రికార్డు ధర పలికిన నందివనపర్తి గణేష్ లడ్డూ వేలం పాట



లడ్డూను అందుకుంటున్న దృశ్యం

**యాచారం, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త**
మండల పరిధిలోని నందివనపర్తి గ్రామంలో శ్రీ కృష్ణ యూత్ ఆధ్వర్యంలో వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద బుధవారం నిర్వహించిన స్వామి వారి లడ్డూ వేలం పాట నిర్వహించారు. పెద్ద లడ్డూ రూ. 1,00,999లకు ఒంగూరు యాదయ్య వేలం పాటలో దక్కించుకోగా చిన్న లడ్డూను రూ. 51,166లకు జెనిగే మల్లయ్య దక్కించుకున్నారు. నిర్వాహకులు స్వామి వారి లడ్డూలను వారికి అందజేశారు.

**రాష్ట్ర స్థాయి క్రీడలకు గురుకుల విద్యార్థుల ఎంపిక**

**యాచారం, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త :** యాచారం మండల కేంద్రంగా కొనసాగుతున్న శంషాబాద్ తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో ఇంటర్ ప్రధమ సంవత్సరం చదువుతున్న పి. వంశీ ఇటీవల హయత్‌నగర్‌లో జరిగిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ వాలీబాల్ పోటీలలో రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ కూకుట్ల యాదయ్య తెలియజేశారు. అదే విధంగా కొండాపూర్‌లో నిర్వహించిన అండర్ - 14 కబడ్డి పోటీలలో పాఠశాలకు చెందిన చైతన్య, రాజేష్ రాష్ట్ర స్థాయి జట్టుకు ఎంపికైనట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా విజేతలైన విద్యార్థులను, విజయానికి కారకులైన వ్యాయామ ఉపాధ్యాయులు బిందుసాగర్, కరుణాకర్‌లను కళాశాల ప్రిన్సిపాల్ జానకి, జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ ధనలక్ష్మి, సీనియర్ అధ్యాపకులు ఎం. వెంకటేశ్వర్లు, రాజారావు, నరే ందర్, ఇతర ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ ప్రభుత్వానికి ప్రజలు చరమగీతం పాడడం ఖాయం

**-కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బిచ్యానాయక్, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు యాట నరసింహ**



విలేఖరుల సమావేశంలో మాట్లాడుతున్న యాట నరసింహ, బిచ్చానాయక్

**కడ్తాల్, సెప్టెంబరు 27 ప్రభాతవార్త :**
మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు యాట నర్సింహా ఆధ్వర్యంలో విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ మోసపూరితమైన హామీలతో రెండుసార్లు గద్దెనెక్కిన కెసిఆర్ ప్రభుత్వానికి ఈసారి చరమగీతం ఖాయమని అన్నారు. బడుగు బలహీన, మైనార్టీ వర్గాల అభివృద్ధికి ఉపయోగపడేలా కాంగ్రెస్ పార్టీ గ్యారంటీ స్కీములు రూపొందించిందన్నారు. మోసపూరితమైన హామీలతో రెండుసార్లు గద్దెనెక్కి ఇప్పటికీ ఏ హామీని అమలు చేయని కెసిఆర్ ప్రభుత్వాన్ని ప్రజలు తగిన బుద్ధి చెబుతారని అన్నారు. కాంగ్రెస్ పార్టీని కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన గ్యారంటీ స్కీంలను విమర్శించడం హాస్యాస్పదమన్నారు. బిఆర్ఎస్ నాయకులు కొందరు కాంగ్రెస్ పార్టీపై తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని, అవినీతిలో కూరుకుపోయిన బిఆర్ఎస్ పార్టీ అని వారు అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన రిజర్వేషన్లతో, సోనియాగాంధి తెలంగాణ ఇచ్చిన బిక్షతో కొందరు కడ్తాల్ మండలంలో బిఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధి పదవులను అనుభవిస్తూ కాంగ్రెస్ పార్టీని విమర్శించడం సిగ్గుచేటని అన్నారు. కాంగ్రెస్ పార్టీని గాని, మాజీ ఎమ్మెల్యే వంశీచంద్‌రెడ్డిని గాని విమర్శించే నైతిక హక్కు బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులకు లేదని అన్నారు. కల్వకుర్తి నియోజకవర్గంలో 2014 నుండి 2018 వరకు జరిగిన అభివృద్ధి తప్ప ఈ రోజు వరకు జరిగిన అభివృద్ధి శూన్యమని విమర్శించారు. తెలంగాణలో ఇక కెసిఆర్, ఈ ప్రభుత్వాన్ని ప్రజలు నమ్మేస్థితిలో లేరని అన్నారు. పేదలకు డబుల్ బెడ్‌రూంలు అని ప్రకటించిన కెసిఆర్ ఇంతవరకు నెరవేర్చలేదని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ తనసొంత గ్రామం చెల్లంపల్లి గ్రామంలో కొన్ని సంవత్సరాల క్రితం శంకుస్థాపన చేసి ఇప్పటి వరకు దాని ఊసేలేదని విమర్శించారు. తెలంగాణ ఇచ్చింది సోనియాగాంధీ అని ఆమె రుణం తీర్చుకునే అవకాశం ప్రజలకు వచ్చిందని, ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ప్రకటించిన గ్యారంటీ స్కీములను వంద రోజుల్లోనే అమలు చేస్తామని హామీ ఇస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో డిసిసి ప్రధాన కార్యదర్శి బిఖ్యానాయక్, ఎస్సీ సెల్ బ్లాక్ అధ్యక్షులు రామకృష్ణ, సేవాదళ్ అధ్యక్షుడు లక్ష్మయ్య, కో ఆప్షన్ సభ్యులు జాంగీర్‌బాబా, ఎస్సీ సెల్ అధ్యక్షులు అశోక్, టౌన్ వర్కింగ్ అధ్యక్షులు రాంచందర్‌నాయక్, శ్రీను, క్యామ రాజేష్, రాజేందర్, భరత్ యాదవ్, శాబుద్దిన్, భానుకిరణ్, మహేష్, నరేష్ పాల్గొన్నారు.

# ఘనంగా గణపయ్యకు పూజలు..అన్నదానాలు



అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన నాయకులు



తిరంగా యూత్ వెంకటేశ్వరా కాలనీలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద వినాయకునికి పూజలు చేసిన మున్సిపల్ చైర్‌పర్సన్ విజయలక్ష్మి ప్రవీణ్‌కుమార్, వైఎస్ చైర్మన్ వెంకట రాంరెడ్డి తదితరులు



పూజలు చేస్తున్న జడ్పీటీసీ దంపతులు



వినాయక మండపం వద్ద భక్తులకు అన్నదానం చేస్తున్న నాయకులు, తదితరులు

**కొత్తూర్‌లో...**

**కొత్తూర్, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త :** అన్నదానం చేయడం ఎంతో పుణ్యఫలం అని మున్సిపల్ చైర్‌పర్సన్ బాతుకా లావణ్యదేవేందర్ యాదవ్ అన్నారు. కొత్తూర్ పురపాలకలో బీఎస్ఎన్ఎల్ కార్యాలయం వద్ద జై శ్రీరామ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణపతి మండపం వద్ద ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చైర్‌పర్సన్ బాతుకా లావణ్యదేవేందర్ యాదవ్ పాల్గొని గణపతికి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం అన్నదానం కార్యక్రమం ప్రారంభించారు. ఈసందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ... అమ్మ కడుపులో నుంచి బయటకు రాకముందే మనకు ఇంత ఆహారం అని, ఇన్ని నీళ్లని దేవుడు నిర్ణయిస్తాడని, ఆయన సమకూర్చిన అన్న, పానీయాలు ఎప్పుడు నిండుకుంటాయో ఆ జీవికి ఈ భూమి మీద నూకలు చెల్లిపోయినట్లేనని తెలిపారు. అందుకే మనం తినగా ఉన్న ఆహారాన్ని, తాగేనీటిని వృథా చేయకుండా అవసరమైన వారికి దానంగా ఇవ్వడం వల్ల ఎంతో పుణ్యఫలం పెరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వీరేందర్, ఎం.విజయ్, రవినాయక్, రాఘవేందర్‌యాదవ్, శ్రావణ్‌యాదవ్, బండి సాయి, యూత్ సభ్యులు, కాలనీ వాసులు తదితరులు ఉన్నారు.

**శంకర్‌పల్లి మున్సిపల్‌లో...**

**శంకర్‌పల్లి, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త:** శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలోని తిరంగా యూత్ వెంకటేశ్వరా కాలనీలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద వినాయకునికి మున్సిపల్ చైర్‌పర్సన్ విజయలక్ష్మి ప్రవీణ్‌కుమార్, వైఎస్ చైర్మన్ వెంకట రాంరెడ్డి, జడ్పీటిసి గోవిందమ్మ గోపాల్‌రెడ్డి తదితరులు బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ చంద్రమౌళి, బిఆర్ఎస్ నాయకులు జంగం శేఖర్, సిరన్న గారి శ్రీనివాస్‌రెడ్డి, దండు సంతోష్, వెంకట్‌రెడ్డి, తిరంగా యూత్ నాయకులు, కాలనీ వాసులు నరేందర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

**షాబాద్ మండలంలో...**

**షాబాద్, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త :** వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా షాబాద్ మండలంలో గణనాథులకు ప్రజలు అత్యంత భక్తి శ్రద్దలతో పూజలు జరుపుకున్నారు. విఘ్నాలు తొలగించాలంటూ బుధవారం షాబాద్‌లోని గణేష్ చౌక్ వద్ద గల వినాయకుడికి జడ్పీటీసీ పట్నం అవినాష్‌రెడ్డి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో వైస్ ఎంపీపీ జడల లక్ష్మిరాజేందర్‌గౌడ్, ఏఎంసీ మాజీ చైరె్మన్ శ్రీనివాస్‌గౌడ్, నాయకులు వెంకట్‌యాదవ్, శ్రీరాంరెడ్డి, మల్లేష్, గణేష్ గౌడ్, రమేష్ తదితరులు ఉన్నారు.

**షాద్‌నగర్ మున్సిపల్‌లో..**

**షాద్‌నగర్, సెప్టెంబర్ 27, (ప్రభాతవార్త) :** షాద్‌నగర్ పట్టణ మున్సిపల్ పరిధిలోని 22 వవార్డులో భగత్‌సింగ్ కాలనీని కట్టమైసమ్మ ఆలయ ప్రాంగణంలో నెలకొప్పిన వినాయక మండపం వద్ద బుధవారం యువకులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ పార్టీ మాజీ పట్టణ అద్యక్షుడు నడికూడా యాదగిరియాదవ్, కాలనీ పెద్దలు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి భక్తులకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... అన్ని దానాల్లోకెల్ల అన్నదానం చాలా గొప్పదని అన్నారు.ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు పవన్, బబ్లు, శివకుమార్, శ్రీకాంత్, భాను, కృష్ణ, శ్రీధర్, చిన్నారెడ్డి, ఆంజనేయులు, మహిళలు, పెద్దలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కొండా బాపూజీకి ఘన నివాళి

**ఆమనగల్లు, సెప్టెంబర్27, ప్రభాతవార్త:**



ఆమనగల్లులో కొండ లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న భక్తమార్కేండేయ సంఘం ప్రతినిధులు

స్వాతంత్ర్య సమరయోధుడు, తొలి విడత తెలంగాణ ఉద్యమకారుడు ఆదర్శనీయులు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు ఆమనగల్లు మండల కేంద్రంలో బుధవారం ఘనంగా జరిగాయి. మండల పరిషత్ కార్యాలయం ఆవరణలోని కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి స్థానిక భక్త మార్కేం దేయ పద్మశాలీ సంఘం ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పిం చారు.అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పాలు, పండ్లు, బ్రెడ్లు పంపిణి చేశారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు ఎంగలి బాలకృష్ణ, యువజన సంఘం అధ్యక్షుడు మామిడిశెట్టి రవి, అప్పం శ్రీను, అవ్వారిశివలింగం, చెరుకు రవి, పాలాది శ్రీను, ఎంగలి రఘు, ఎంగలి ప్రసాద్, జగదీష్, మన్నఅప్పి, వెంకటేశ్, శ్రీను, అ వ్వారి కిష్టయ్య, లింగం, భాస్కర్, చంద్రమౌళి, దోర్నాల ఈశ్వరయ్య, వెంకటేశ్, సురేష్, గంజి సత్యం తదితరులు ఉన్నారు.

## దుర్గాబాయి శిశు వికాస కేంద్రంలో ఉచిత శిక్షణ

**మొయినాబాద్, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త :** దుర్గాబాయి మహిళ శిశు వికాస కేంద్రం చిల్కూర్ ప్రాంగణం నందు ఉచ్చితంగా, సైబర్ సెక్యూరిటి ,ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ల పై శిక్షణ ఇవ్వనున్నట్లు, శిశు వికాస కేంద్రం జిల్లా అధికారి లక్ష్మి కుమారి ఓ ప్రకటనలో తెలిపారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో 18 సంవత్సరాల నుండి 35 సంవత్సరాల లోపు ఉన్న మహిళలకు ఈ శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు, ఆసక్తి కలిగిన మహిళలు ధరఖాస్తు చేసుకోవాలని శిక్షణ 4 నెలల పాటు ఉంటుందని, ఉచితంగా,హాస్టల్, భోజన సదుపాయాలు ఉంటాయన్నారు, ఈ శిక్షణ బిపిఎం. పరిశ్రమ మరియు సైబర్ సెక్యూరిటి ప్రాథమిక రూల్స్, మౌలిక సదుపాయాలు ఉంటాయని తెలిపారు, 18 నుండి 35 సం..లు ఆసక్తి కలిగిన మహిళలు వారి యొక్క విద్యా హర్హతలు కలిగిన సర్టిఫికెట్‌లు 10 వ, ఇంటర్, డిగ్రీ, కలిగిన సర్టిఫికెట్లు, తెల్లరేషన్ కార్డు, ఆధార్ కార్డు, కుల దృవీకరణ పత్రము, ఆధాయ దృవికరణ పత్రము, బ్యాంక్ పాస్ బుక్, 6 పాస్‌పోర్టు సైజ్ ఫోటోలు, నివాస దృవికరణ పత్రములతో మొ యినాబాద్ మండల పరిదిలోని, చిల్కూర్ గ్రామ రెవెన్యూ పరిధిలో గల తెలంగాణ రాష్ట్ర మహిళా సహకార అభివృద్ది సంస్థకు ఉదయం 10:30 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు వచ్చి ధరఖాస్తు చేసుకో వాలని తెలిపారు, మరిన్ని వివరాల కోసం సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్లు, 7660022524, 9299358112 నెంబర్లకు సంప్రదించాలని కోరారు.



ఆశా వర్కర్ల సమ్మెలో పాల్గొని మాట్లాడుతున్న చందు నాయక్



అంగన్‌వాడీ టీచర్లు, ఆయాల సమ్మె దృశ్యం



డిమాండ్‌ల సాధనకోసం మోకాళ్ళపై కూర్చుని నిరసన తెలుపుతున్న కార్మికులు



అంగన్వాడీల ధర్నాలో మాట్లాడుతున్న టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్

## ఆశా,అంగన్‌వాడీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

**యాచారం మండలంలో...**

**యాచారం, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త :** ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని సిఐటియు మండల కార్యదర్శి చందునాయక్‌లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. యాచారం మండల కేంద్రంలో రాష్ట్ర వ్యాప్త సమ్మెలో భాగంగా ఆశా వర్కర్లు చేపట్టిన సమ్మె బుధవారం మూడవ రోజుకు చేరింది. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ఆశా వర్కర్లకు కనీస వేతనం రూ. 18 వేలు ఇవ్వాలని, టిబి, సూ ్కటమ్ డబ్బాలను ఆశాలతో మోపించకూడదని, టిబి, లెప్రసీ, కంటి వెలుగు తదితర పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్లు ముక్తాభాయ్, స్వరూప, శోభారాణి, పద్మ, లలిత, స్వాతి, నాగమణి, లక్ష్మమ్మ, గరిష జంగమ్మ, మమత, ముక్తాభాయి, బాలమ్మ, సువర్ణ, నర్సమ్మ, సుశీల, పద్మ, బుజ్జి, సువర్ణ, యాదమ్మ, గౌస్య, అలివేలు, రమాదేవి, మంజుల, స్వరూప, లలిత, గోవిందమ్మ, బేగం, ప్రమీల, వైదేహి, బాలమణి, శోభారాణి, గిరిజ, సువర్ణ, రాణి, యాదమ్మ, సైదమ్మ, స్వరూప తదితరులు పాల్గొన్నారు.

**యాచారంలో అంగన్‌వాడీలా సమ్మె..**

అంగన్‌వాడీ టీచర్ల సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు స్థానిక తహసీల్దార్ కార్యాలయం ముందు చేపట్టిన అంగన్‌వాడీల నిరవధిక సమ్మె బుధవారం 17వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు జిల్లా అధ్యక్షురాలు రాజ్యలక్ష్మి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 70 వేల మంది అంగన్‌వాడీ ఉద్యోగులు పనిచేస్తున్నారన్నారు. వీరంతా బడుగు బలహీనవర్గాలకు చెందిన వారేనన్నారు.అంగన్‌వాడీలను ప్రభుత్వం రెగ్యులర్ చేయాలని, కనీస వేతనం నెలకు రూ. 26 వేలు ఇవ్వాలని, సమ్మె చేస్తున్నటువంటి అంగన్‌వాడీలను బెదిరింపులకు గురి చేయడం సరైంది కాదన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి బ్రహ్మయ్య, మండల కన్వీనర్ చందునాయక్, అంగన్‌వాడీ టీచర్లు, ఆయాల నాయకులు యాదమ్మ, అండాలు, ప్రేమలత, విజయలక్ష్మి, చాంద్ సుల్తానా, విమల, రమణ, సుజాత పాల్గొన్నారు.

**కందుకూరు మండలంలో...**

**కందుకూరు, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త:** డిమాండ్‌ల సాధన కోసం 17 రోజులుగా సమ్మె చేస్తున్న అంగన్‌వాడీల సమస్యలను కేసిఆర్ ప్రభుత్వం పెద్దమనసుతో గుర్తించి పరిష్కరించాలని సిఐటియు మండల కన్వీనర్ బుట్టిబాల రాజ్ సూచించారు. అంగన్వాడీలు చేపట్టిన నిరవధిక సమ్మె 17 వరోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా కార్మికులు మోకాళ్ళపైన నిల్చుని తమ నిరసనను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అయా గ్రామాల కార్మికులు పాల్గొన్నారు.

**షాద్‌నగర్ పట్టణంలో**

**షాద్‌నగర్, సెప్టెంబర్ 27, (ప్రభాతవార్త) :** తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు జరిగితే అంగన్‌వాడీల జీవితాలు బాగుపడుతాయని అనుకున్నాము కానీ, రాష్ట్రంలో నిక్రుష్టమైన పాలన కొనసాగిస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్ తీరుతో అంగన్‌వాడీలు ఆగమైపోతున్నారని టీపీసీసీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి వీర్లపల్లి శంకర్ ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం షాద్‌నగర్ పట్టణంలోని స్థానిక తహసీల్దార్ కార్యాలం వద్ద గత 15 రోజులుగా నిరసన కార్యక్రమాలు చేపడుతున్న అంగన్‌వాడీలు బుధవారం వంటావార్పు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి టీపీసీసీ రాష్ట్రప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ పూర్తిగా మద్దతు తెలిపి అంగన్వాడీ కార్యకర్తలతో కలిసిన వంటావార్పు చేశారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యుడు బాబర్‌ఖాన్, కార్మిక నాయకుడు రఘు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అంగన్వాడీలు తదితరులు పాల్గొన్నారు.

## వెల్జాల్‌లో ఘనంగా వినాయక నిమజ్జనం



వెల్జాల్‌లో వినాయక ఉత్సవంలో పాల్గొన్న సర్పంచ్ సంగీత శ్రీనివాస్ యాదవ్

**తలకొండపల్లి సెప్టెంబర్27,ప్రభాతవార్త :**
తలకొండపల్లి మండల పరిధిలోని వెల్జాల్ గ్రామంలో బుధవారం వినాయక నిమజ్జనాన్ని ఘనంగా నిర్వహించారు.వెల్జాల్ గ్రామంలో నిర్వహించిన కార్యక్రమానికి స్థానిక సర్పంచ్ సంగీత ,మాజీ ఎంపిపి సిఎల్ శ్రీనివాస్ యాదవ్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.గ్రామంలోని ఆయా మండపాలలో ఏర్పాటు చేసిన వినాయక ఉత్సవ కమిటీలకు తమ వంతు ఆర్థిక సహాయ సహకారాలు అందజేశారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ....వినాయకుడా తలకొండపల్లి మండలంలోని ప్రజలందరిని చల్లగా చూడాలని కొబ్బరికాయలు కొట్టి పూజలు నిర్వహించారు.అనంతరం ర్యాలీ ఊరేగింపులతో నిమజ్జనం నిర్వహించారు.అనంతరం వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో గ్రామాల వినాయక ఉత్సవ కమిటీల సభ్యులు గ్రామ ప్రజలు ,తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సేవకోసం ఎల్లప్పుడు అందుబాటులో ఉంటాం



ఆరు గ్యారంటి స్కిమ్‌ల గురించి మహిళలకు తెలుపుతున్న వీర్లపల్లి శంకర్

**జిల్లెడు చౌదరిగూడ, సెప్టెంబర్ 27,(ప్రభాతవార్త):**
ప్రజలకు సేవలు అందించేందుకు ఎల్లప్పుటు అందుబాటులో ఉంటామని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్ అన్నారు. బుదవారం జిల్లెడు చౌదరిగూడ మండలంలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామాల్లోని మహిళలకు, యువకులకు, రైతులకు కాంగ్రెస్ పార్టీ ఇటీవల విడుదల చేసిన ఆరు గ్యార్యంటి స్కిమ్‌ల గురించి వివరించారు. తమ పార్టీ అదికారంలోకి వస్తే చేప్పిన ప్రతి హామీని అమలు పరుస్తామని ఆయన తెలిపారు. గతంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చిందని ఆయన పెర్కొన్నారు. వచ్చే ఎన్నికల్లో ప్రజలు ఆదరించి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చలివేంద్రంపల్లి రాజు, నాయకులు ధామోదర్, అంజనేయులు, శివకుమార్, భాస్కర్, శ్రీను, రవి, రఘు, తదితరులు పాల్గొన్నారు.

## బాబు అరెస్టు జగన్ పతనానికి ఆరంభం

**-అక్రమ అరెస్టును ఖండించిన తెలుగు తమ్ముళ్లు**

**నందిగామ సెప్టెంబర్ 27,ప్రభాతవార్త :**
ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి ,తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నార చంద్రబాబు నాయుడి అక్రమ అరెస్టు జగన్ పతనానికి ఆరంభమని నందిగామ టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు జిల్లెల బాల్ రెడ్డి,టిడిపి నాయకులు తుమ్మల నర్సింహ్మా,కొత్తూరు గణేష్‌లు పేర్కొన్నారు. చంద్రబాబును కక్షపూరితంగా ఆంధ్రప్రభుత్వం రాజమండ్రి జైలులో పెట్టడాన్ని వారు త్రీవంగా ఖండించారు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఐటి రంగంలో హైదరాబాద్‌ను అభివృద్ధి చేసి ఎంతో మంది నిరుద్యోగులైన యువతి, యువకులకు ఉపాధి కల్పించి పరిపాలన దక్షుడిగా పేరు పొందారన్నారు. రాజకీయ కక్షతో అన్యాయంగా అక్రమంగా ఎఫ్ఐఆర్‌లో పేరు నమోదుకాకపోయిన అరెస్టు చేయడం అప్రజాస్వామికమని ఆగ్రహం వ్యక్తం చేశారు. అక్రమంగా బనాయించిన కేసులను ఎత్తివేసి వెంటనే విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు.

## హెల్మెట్ పంపిణీ చేసిన పాలమూరు ట్రస్ట్



హెల్మెట్ పంపిణీ చేస్తున్న పాలమూరు చారిటబుల్ ట్రస్ట్

**కొత్తూర్, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త :**
ద్విచక్ర వాహనదారులు ప్రమాదాల బారిన పడకుండా రక్షణ కోస హెల్మెట్లను పాలమూరు చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు పాలమూరు విష్ణువర్దన్‌రెడ్డి పంపిణీ చేశారు. కొత్తూర్ మున్సిపాలిటీ కేంద్రంలో భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు పాలమూరు విష ్ణువర్ధన్‌రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా పంపిణీలో భాగంగా బుధవారం కొత్తూర్ మున్సిపల్ బీజేపీ అధ్యక్షులు ఎర్రవల్లి నాగరాజుచారి ఆధ్వర్యంలో మున్సిపాలిటీ 18సంవత్సరాలు నిండిన యువకులు లైసెన్ ్స ఉన్న వారికి హెల్మెట్లను పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.... ఇప్పటి వరకు షాద్‌నగర్ నియోజకవర్గంలో 20వేల హెల్మెట్లు కొత్తూర్ మండలంలో 2వేలకు పైగా హెల్మెట్ల పంపిణీ చేవారు. యువత హెల్మెట్ లేకుండా డ్రైవింగ్ చేయడంతో ఎంతోమంది ప్రమాదాల బారినపడుతున్నారన్నారు. హెల్మెట్ ధరించడం వల్ల మనకు సెక్యూరిటీ ఉంటుందన్నారు. ఈకార్యక్రమంలో బీజేపీ కో కన్వీనర్ అమడ్డాపురం నరసింహగౌడ్, రణదీర్‌గౌడ్, శ్రీశైలం, మల్లేష్, ప్రవీణ్‌కుమార్, నవీన్‌కుమార్, ప్రమోద్, చింటూ, బాలకృష్ణ, పాండు, బాలు, నీలం మేస్త్రీ ఉన్నారు.

# దేవరయాంజాల్‌లోని దేవాలయ భూముల్లో అక్రమ నిర్మాణాలు..కబ్జాలు

**-తహసీల్దార్,మున్సిపల్ కమిషనర్‌లకు సేవ్ దేవరయాంజాల్ ఫోరం యువకులు ఫిర్యాదు**
**-ఆలయ భూములను కాపాడాలంటూ మొర..**
**-ఆలయ భూముల్లో అమ్మకాలు,కొనుగోలు చెల్లవు చేస్తే చర్యలు తప్పవు**
**-త్వరలోనే చర్యలు : తహసీల్దార్**

**శామీర్‌పేట, సెప్టెంబరు 27, ప్రభాతవార్త**
దేవరయాంజాల్‌లోని దేవాదాలయ భూముల్లో (దేవాదాయశాఖ భూముల్లో) అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని, జోరుగా కబ్జాలు జరుగుతున్నట్లు వెంటనే వాటిని అరికట్టాలని కబ్జాలను,నిర్మాణాలను తొలగించాలని సేవ్ దేవరయాంజాల్ ఫోరం యువకులు శామీర్‌పేట మండల తహసీల్దార్‌కు, తూంకుంట మున్సిపల్ కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు. బుధవారం శామీర్‌పేట మండల తహసీల్దార్ సత్యనారాయణను, తూంకుంట మున్సిపల్ కమిషనర్ జైతురామ్‌నాయక్‌లను ఆయా కార్యాలయాల్లో కలిసి దేవరయాంజాల్‌లోని సర్వేనెంబరు 639,640గల భూముల దేవాదాయశాఖకు చెందిన దేవాలయ భూముల్లో కబ్జాలు, అక్రమ నిర్మాణాలు కొనసాగుతున్నట్లు వెంటనే అరికట్టి కబ్జాలను,నిర్మాణాలను తొలగించి దేవాలయ భూములను రక్షించాలని సేవ్ దేవరయాంజాల్ ఫోరం యువకులు కోరుతూ వినతిపత్రాలను వారికి అందజేశారు. కొందరు బయటి వ్యక్తులు విచ్చేసి కబ్జాలు చేసి అక్రమ కట్టడాలు చేశారని అన్నారు. చిన్న చిన్న గుడిసెలు వేసి తాత్కాలిక నివాసాలుగ ఏర్పాటు చేసుకుంటున్నారని అన్నారు. కొందరు అక్రమార్కులు పక్కా కట్టడాలు కూడ చేశారని, మరి కొన్ని నిర్మాణాలు చేపడుతున్నారని అధికారులకు ఫిర్యాదు చేశారు. బయటి వ్యక్తులు కొందరు కూలీలుగ వచ్చి గుడిసెలు వేసి నివాసాలు ఏర్పాటు చేసుకోగ వాటిని ఆసరా చేసుకుని వందలాదిగ స్థానికేతరులు వచ్చి గుడిసెలు వేసి అక్రమ నిర్మాణాలు చేపట్టారని, కబ్జాలు చేస్తున్నారని వారు అధికారులకు ఫిర్యాదు చేశారు. దేవాలయ భూముల బోర్డుకు దానిపైనే మల్లన్నతండ అని బోర్డు


తూంకుంట మున్సిపల్ కమిషనర్‌కు ఫిర్యాదు చేసిన యువకుల దృశ్యం

రాశారని వారు పేర్కొన్నారు. కొందరు రాజకీయ నాయకులు మున్సిపల్ ఆఫీస్ నుంచి ఇంటి నెంబర్లు ఇప్పించటానికి యత్నాలు చేస్తున్నారని తెలుస్తుందని వెంటనే వాటికి ఇంటి నెంబర్లు ఇవ్వవద్దని మున్సిపల్ కమిషనర్‌ను కోరటం జరిగిందన్నారు. అక్రమ నిర్మాణాలను తొలగించాలని వారు మండల తహసీల్దార్‌కు, మున్సిపల్ కమిషనర్‌కు ఫిర్యాదులు చేశారు. దీనికి శామీర్‌పేట మండల తహసీల్దార్ సత్యనారాయణ స్పందిస్తూ దేవరయాంజాల్‌లోని సర్వేనెంబరు 639,640గల భూములు దేవాదాయశాఖకు సంబంధించిన భూములు అని, అక్రమ నిర్మాణాలు, కబ్జాలు కొనసాగుతున్నట్లు ఫిర్యాదులు వచ్చినట్లు వెంటనే వాటిని తొలగించటానికి పోలీస్‌ఫోర్స్ కోసం అదే విధంగ అదనపు కలెక్టర్,కలెక్టర్‌ను చర్యల కోసం కోరటం జరుగుతుందన్నారు. ఈ దేవాలయ భూముల్లో అమ్మకాలు చేసినా, కొనుగోలు చేసినా ప్రజలే నష్టపోతారని ఎలాంటి క్రయవిక్రయాలు చేయవద్దని, వాటిని త్వరలోనే కూల్చివేస్తామని ఆయన స్పష్టం చేశారు. దేవాలయ భూముల్లో ఎవరైనా జిఒ 58,59కింద కూడ ఇళ్లకు,స్థలాలకు క్రమబద్దీకరణకు చేసుకున్నా చేయటం జరగదని, ధరఖాస్తులు చేసినా వాటిని తిరస్కరిస్తామని అన్నారు. మున్సిపల్ కమిషనర్ జైతురామ్ కూడ స్పందించి ఈ విషయం పై తాము దేవాలయ భూముల్లో ఏర్పాటు చేసుకున్న నివాసాల వారికి ఇంటి నెంబర్లు ఇవ్వలేదని, ఇవ్వటం జరగదని దేవాలయ భూములు అని కమిషనర్ కూడ స్పష్టం చేశారు. వీటి నిర్మాణాల తొలగింపునకు జిల్లా అదనపు కలెక్టర్, కలెక్టర్‌ల దృష్టికి చర్యల నిమిత్తం రాయటం జరిగిందని మున్సిపల్ కమిషనర్ జైతురామ్ వివరించారని సేవ్ దేవరయాంజాల్ గ్రూప్ యువకులు పేర్కొన్నారు. పలు సార్లు మండల తహసీల్దార్‌కు, మున్సిపల్ కమిషనర్లకు గతంలోనూ ఇవ్వటం జరిగిందని, తాజా తిరిగి మరోసారి సేవ్ దేవరయాంజాల్ గ్రూపు యువకుల నుంచి ఫిర్యాదు చేశామని వెంటనే వాటిని తొలగించి దేవాలయ భూములను కాపాడాలని వారు కోరారు.

## అంగన్‌వాడీ టీచర్ల అరెస్టు అప్రజాస్వామికం

**-కౌన్సిలర్ సాంబూరు సోమశేఖర్**



**తాండూరు టౌన్ సెప్టెంబర్27,ప్రభాతవార్త :**
తమ సమస్యల పరిష్కారం కోసం గత 17 రోజులుగా సమ్మె చేస్తున్న అంగన్‌వాడీ ఉద్యోగులను బుధవారం అరెస్టు చేయడం అప్రజాస్వామికమని,ఇలాంటి పరిస్థితులు ఆంధ్రపాలనలో కూడా లేవని తెలంగాణ జన సమితి నియోజకవర్గ కన్వీనర్ కౌన్సిలర్ సాంబూరు సోమశేఖర్ తీవ్రంగా ఖండించారు.బుధవారం ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ....నాలుగు దశాబ్దాలకు పైగా ఉద్యోగం చేస్తూ సేవలందిస్తున్న అంగన్‌వాడీ టీచర్లు,హెల్పర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలంటూ బిఆర్ఎస్ ప్రభుత్వానికి ఎంత మొరపెట్టుకున్నా వారిని పట్టించుకోవడం లేదన్నారు.బుధవారం తాండూరు పర్యటనకు విచ్చేస్తున్న మంత్రి హరీష్ రావును అడ్డుకుంటారనే భయంతోనే అంగన్‌వాడీ ఉద్యోగులను ముందస్తు చర్యల పేరుతో అరెస్టు చేయడం సమంజసం కాదన్నారు.ఆంధ్ర వలస పాలనలో సైతం ఉద్యోగులపై ఇలాంటి అరాచక,అక్రమ అరెస్టులు ఎక్కడా లేవని,కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో ప్రజలు ఇలాంటి దౌర్భాగ్యస్థితిలో ఉండటం అత్యంత దారుణం అన్నారు.అరెస్టు చేసిన అంగన్‌వాడీలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నట్లు చెప్పారు.అలాగే వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా రెగ్యులరైజ్ చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నామన్నారు.

**నేను చేయని ప్రకటనను వక్రీకరించారు : బుయ్యని శ్రీనివాస్ రెడ్డి**
**తాండూరు టౌన్ సెప్టెంబర్27,ప్రభాతవార్త :** కాంగ్రెస్ పార్టీలో చేరినందుకు చాలా సంతోషంగా ఉందని ఇటీవల తాండూరు నియోజకవర్గంలో పట్టణ, మండలాల ,బ్లాక్ కాంగ్రెస్ కమిటీల నియామకం గురించి నేను ఎలాంటి ప్రకటన చేయలేదని కాంగ్రెస్ నాయకులు బుయ్యని శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.బుధవారం ఆయన ఓ ప్రకటనలో మాట్లాడుతూ....మళ్లీ పాత వారికి అవకాశం కల్పిస్తానని వ్యాఖ్యనించలేదని బుధవారం ఓ పత్రికలో నేను చేయని ప్రకటనను చేసినట్లు వాక్రీకరించారని దీనిని నేను తీవ్రంగా ఖండిస్తున్నాను అన్నారు.

## దౌల్తాబాద్ పోలీసు సిబ్బంది పనితీరు భేష్

**-పోలీస్‌స్టేషన్‌ను తనిఖీ చేసిన పరిగి డీఎస్పీ కరుణాసాగర్‌రెడ్డి**


పోలీస్‌స్టేషన్‌లో రికార్డులను పరిశీలిస్తున్న డీఎస్పీ కరుణాసాగర్‌రెడ్డి

**దౌల్తాబాద్, సెప్టెంబరు 27 ప్రభాతవార్త:**
వార్షిక తనిఖీల్లో భాగంగా పరిగి డీఎస్పీ కరుణాసాగర్‌రెడ్డి బుధవారం దౌల్తాబాద్ మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌ను తనిఖీ చేశారు. పోలీస్‌స్టేషన్‌లో రికార్డులు, పోలీసుల పనితీరు, పబ్లిక్ రిలేషన్, నేరాలు, చోరి కేసులు తదితర వాటిని పరిశీలించారు. పోలీసులు ప్రజలతో మేమకమై ఫ్రెండ్లీ పోలీసు విధానంతో సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు కృషి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా పోలీసు సిబ్బంది పనితీరు పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. సమావేశంలో కొడంగల్ సీఐ రాములు, దౌల్తాబాద్ ఎస్సై రమేశ్‌కుమార్,పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## మాయ మాటలతో ప్రజలను మోసం చేస్తూ నగదుతో పరారైన వ్యక్తి అరెస్ట్

**-మోసకారి నుండి 2,18,400 రూపాయలను స్వాధీనం**
**-రాజేంద్రనగర్ డిసిపి జగదీశ్వర్‌రెడ్డి వెల్లడి**


విలేకరుల సమావేశంలో వివరాలను వెల్లడిస్తున్న రాజేంద్రనగర్ డిసిపి జగదీశ్వర్‌రెడ్డి

**చేవెళ్ళ, సెప్టెంబరు 27, ప్రభాతవార్త**
మాయ మాటలతో ప్రజలను మోసం చేస్తూ పెద్ద మొత్తంలో నగదును తీసుకుని పరారైన వ్యక్తిని చేవెళ్ల పోలీసులు అరెస్ట్ చేశారు. బుదవారం రాజేంద్రనగర్ డిసిపి కార్యాలయంలో చేవెళ్ల ఎసిపి ప్రశాంత్‌రెడ్డి,సిఐ లక్ష్మారెడ్డి, ఎస్‌లు వీరబ్రహ్మం, ప్రదీప్‌కుమార్, ఎస్‌ఓటి ఎస్ రవీకుమార్‌లతో రాజేంద్రనగర్ డిసిపి జగదీశ్వర్‌రెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా రాజేంద్రనగర్ డిసిపి జగదీశ్వర్‌రెడ్డి నేరస్తుడికి సంబందించిన వివరాలను వెల్లడించారు. వెస్ట్ గోదావరి జిల్లా చాగల్లు గ్రామానికి చేందిన కందిబోయిన గంగ అమరేశ్వర్‌నాథ్ హైదరాబాద్ నగరంలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తూ జీవనం సాగింస్తుంటాడని తెలిపారు. అమరేశ్వర్ నాథ్ విద్యాభ్యాసం రాజమండ్రిలోని భాష్యం పాఠశాలలో జరిగింది. విజయవాడలోని శ్రీగాయత్రి కాలేజిలో ఇంటర్, చెన్నైలోని నవిత యూనివర్శిటిలో 2016లో బిఇ పూర్తిచేసి అదే సంవత్సరం బెంగళూరులో సాఫ్ట్‌వెర్ ఉద్యోగం రావడంతో బెంగళూరులో చేపిచేశాడు. వివిధ కంపనీలలోని చేస్తూజీవనం సాగిసుండగా, కరోన లాక్‌డౌన్ రావడంతో హైదరాబాద్‌లోని కంపనీ క్వార్టంలో నానక్‌రాంగూడలో ఉంటున్నాడు. లాక్‌డౌన్ కారణంగా అర్ధికంగా ఇబ్బందులు తలెత్తడంతో సులువుగా డబ్బులు సంపాదించాలన్న దురుద్దేశ్యంతో మాయమాటలతో ప్రజలను నమ్మిస్తూ మోసం చేసివారి డబ్బులు కాజేయాలని నిర్ణయం తీసుకున్నాడన్నారు. 2020లో మాదాపూర్‌లో ఓ షాపు ఓనర్ వద్దకు వెళ్లి నా వద్ద100 రూపాయలకట్టలు ఉన్నాయి, నాకు500 నోట్లు కావాలని అదుగగా ఆఫాప్ ఓనర్ 10000 రూపాయలు ఇచ్చాడు,తన వెంటవస్తే డబ్బులు ఇస్తానని చెప్పి బైక్‌పై ఎక్కించుకుని కోద్ది దూరం వెళ్లిన తరువాత ఇక్కడే ఉండూ డబ్బులు తీసుకువస్తానని చెప్పిపరారుకావడం జరిగింది.శంకర్‌పల్లిలో ఇలాగే చేయడంతో శంకర్‌పల్లి పోలీసులు రిమాండ్‌కు తరలించారు.బేయిల్‌పై వచ్చి మళ్లీ తార్నకలో, గచ్చిబౌలిలో,మెయినాబాద్‌లో మైలార్‌దేవరాంపల్లిలో రాజేంద్రనగర్‌లో, నార్సింగ్‌లో ఇలా అనేక ప్రాంతాలల్లో నగదు ఇస్తే మార్చి ఇస్తానని తీసుకుని పరారుకావడం చేస్తుండేవాడని తెలిపారు.గత వారం రోజుల క్రితం చేవెళ్ల ఇండియన్ పిట్రోల్ బంక్‌లో 57400 రూపాయలు తీసుకుని పరారైయ్యడని తెలిపారు. ఇండియన్ పిట్రోల్ పంప్ మేనేజర్ నవీన్‌కుమార్ చేవెళ్ల పోలీసులకు పిర్యాదు చేయడంతో కేసె నమోదు చేసి దర్యాప్తు చేశామని తెలిపారు.ఇలా వివిధ ప్రాంతాలల్లో తిరుగుతూ ప్రజలను మోసం చేస్తూ నగదుతో పరారైతున్న నిందితున్ని పోలీసులు చాకచక్యంగా పట్టుకుని అరెస్ట్ చేశారని తెలిపారు.ఏలాంటి అదారాలు లేకపోయిన ఎంతో తెలివితో చాలా కష్టపడి నిందుతున్న అరెస్ట్ చేసిన చేవెళ్ల పోలీసులను రాజేంద్రనగర్ డిసిపి జగధీశ్వర్‌రెడ్డి అభినందించారు.నిందితుడి వద్ద వివిధ బ్యాంకు అకౌంట్‌లో వెసుకున్న నగదును మొత్తం 2,18,400 రూపాయలను రికవరి చేసి నిందితున్ని రిమాండ్‌కు పంపించామని తెలిపారు.

## రోడ్డు ఇలా...ప్రయాణం ఎలా?



**ధారూర్ సెప్టెంబర్27,ప్రభాతవార్త :**
ధారూర్ మండల పరిధిలోని ధారూర్ స్టేషన్ ,దోర్నాల గ్రామాల మధ్య అసంపూర్తిగా వంతెన వల్ల ప్రజలు వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.వర్షాల వల్ల తాత్కాలికంగా వేసిన రోడ్డు పూర్తిగా కొట్టుకుపోయి రాళ్లు తేలాయి.ప్రజలు అత్యవసరంలో వెళ్లాల్సి వసేనత లేదా మండల కేంద్రానికి వెళ్లాలి అనుకుంటే 20 కిలోమీటర్లు ప్రయాణించాల్సిందే.5 కిలోమీటర్ల వెళ్లాల్సిన ప్రయాణం 20 కిలోమీటర్లు ప్రయాణించాల్సి వస్తుందని ప్రజలు వాహనదారులు వాపోతున్నారు.దీంతో దూరా భారంతో పాటు సమయం.డబ్బు ఖర్చు కూడా ఎక్కువగా ఉందని వివిధ గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ప్రజాప్రతినిధులు చొరవ తీసుకొని తాత్కాలికంగా ఏర్పాటు చేసిన రోడ్డును మరమ్మతు చేసి రాకపోకలకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని వాహనదారులు ,ప్రజలు కోరుతున్నారు.

## కొత్తూర్ మున్సిపాలిటీని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తాం


ట్రాన్స్‌ఫార్మర్ ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

**కొత్తూర్, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త :**
కొత్తూర్ మున్సిపాలిటీ అన్ని విధాలుగా అభివృద్ధి పర్చడమే తమ లక్ష్యంగా పనిచేస్తున్నామని ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ తెలిపారు. కొత్తూర్ పురపాలిక 6వ వార్డులో ఏర్పాటు చేసిన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను బుధవారం ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.... కొత్తూర్ మున్సిపాలిటీ అన్ని విధాలుగా అభివృద్ధిపరిచేందుకు తను నిరంతరం కృషి చేస్తానన్నారు. కొత్తూర్‌లో 6వ వార్డులో విద్యుత్ సమస్యలు తీవ్రంగా ఉన్నాయని, ఇకనుండి ప్రజలకు విద్యుత్ సమస్యలు ఉండకుండా ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. విద్యుత్‌సమస్యలు పరిష్కరించిన ఎమ్మెల్యే అంజయ్యయాదవ్‌కు కాలనీవాసులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ బాతుక లావణ్యదేవేందర్‌యాదవ్, వైస్‌చైర్మెన్ డోలీ రవీందర్, కౌన్సిలర్ హేమదేవేందర్‌ముదిరాజ్, జయమ్మజనార్ధన్‌చారి, కోస్గి శ్రీనివాస్, ఎంపీటీసీ రాజేందర్‌గౌడ్, సీనియర్ నాయకులు గోవింద్‌రెడ్డి, పెంటన్నల యాదగిరి,బండి కృష్ణ, రాఘవేందర్ యాదవ్, రవినాయక్, సీనియర్ నాయకులు కాలనీ వాసులు తదితరులు ఉన్నారు.

## అంగన్‌వాడీ టీచర్ల సమస్యలను పరిష్కరించాలి : సిఐటియూ


సమ్మెలో మాట్లాడుతున్న సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు

**కొడంగల్,సెప్టెంబర్ 27ప్రభాతవార్త :** బాలికా శిశు సంరక్షణ పథకం(ఐసీడీఎస్) పరిధిలో కొనసాగుతున్న అంగన్‌వాడీ టీచర్లు,హెల్పర్ల సమస్యల పరిష్కారానికి తక్షణమే ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు బుస్స చంద్రయ్య డిమాండ్ చేశారు.స్దానిక ఐసీడీఎస్ కార్యాలయం సమీపంలో అంగన్‌వాడీ టీచర్లు,హ్లెపర్లు చేపట్టిన సమ్మెలోపాల్గొని మాట్లాడారు.అంగన్‌వాడీ టీచర్లకు కనీస వేతనంగా రూ.26వేలు అందిస్తు ఈఎస్ఐ సౌకర్యం కల్పిస్తు ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలన్నారు.అలాగే రిటైర్మెంట్ బెనిఫిట్స్ రూ.10లక్షలు,హెల్పర్లకు రూ.5లక్షలు అందించాలన్నారు.మినీ అంగన్‌వాడీలను మేన్ అంగన్‌వాడీ కేంద్రా లుగా గుర్తించేలా జీఓ జారీ చేయాలని డిమాండ్ చేశారు.సుప్రీంకోర్టు తీర్పు ప్రకా రం సమాన పనికి సమాన వేతనంగా అందిస్తు బీఎల్ఓ డ్యూటీలను రద్దు చేయాలన్నారు.కార్యక్రమంలో కొడంగల్ ఐసీడీఎస్ ప్రాజెక్టు సెక్రెటరీ కె.నవనీత, శివలీలా,జయమ్మ, వెంకటమ్మ,వినోద, రత్నాభాయి ,కిష్టమ్మ,రాములమ్మ, సావిత్రి,ఆనందమ్మ తదితరులు పాల్గొన్నారు.

**తాండూరు పట్టణంలో...**
**తాండూరు టౌన్ సెప్టెంబర్27,ప్రభాతవార్త :** అంగన్‌వాడీ టీచర్ల సమస్యలను ప్రభు త్వం వెంటనే పరిష్కరించాలని సిఐటియు నాయకులు పేర్కొన్నారు. బుధవారం తాండూరులో అంగన్‌వాడీ చేస్తున్న సమ్మె 17వ రోజుకు చేరుకుంది ఈ సమ్మె సిఐటియు నాయులు మద్దతు తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ మాట్లాడుతూ....బిఆర్ఎస్ ప్రభుత్వం అంగన్‌వాడీ ఉద్యోగులపై నిర్బంధాన్ని అక్రమ అరెస్టులని తీవ్రంగా ఖండిస్తున్నామని వారి సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పిఎస్ తాండూరు మండల అధ్యక్షుడు నర్సింలు,టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియర్ తాండూరు ప్రాజెక్టు అధ్యక్షుడు భేబి ,కార్యదర్శి సుధారాణి,ఉపాధ్యక్షుడు బాలమణి,శశికళ శోభ రామంజమ్మ,రాధా మనిమాల లక్ష్మి,సరస్వతి ,రామాదేవి,లలిత అంజమ్మ, సహకార్యదర్శులు తిరుమలమ్మ ,హారతి చంద్రకళ మారుతమ్మ,సంధ్య రాణి, సవిత పద్మ వసంత వాణి అంజమ్మ,అంగన్‌వాడీ టీచర్లు,హెల్పర్స్ నర్సమ్మ, సంధ్యా,భారతి,విజయలక్ష్మి,శ్యామల శాంత పాల్గొన్నారు.

## తహసీల్దార్ కార్యాలయంలో అఖిలపక్ష నాయకులతో సమావేశం


అఖిలపక్ష నాయకుల సమావేశంలో మాట్లాడుతున్న తహశీల్దార్

**కొడంగల్,సెప్టెంబర్ 27ప్రభాతవార్త**
రానున్న సార్వాత్రిక ఎన్నికల నేపథ్యంలో బుధవారం స్దానిక తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ బి.విజయ్‌కుమార్ అద్వర్యంలో అఖిలపక్ష నాయకులతో సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్బంగా తహశీల్దార్ మాట్లాడుతు ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు ఎన్నికలు సజావుగా సాగేందుకు అన్ని పార్టీల నాయకులు సహకరించాలని అన్నారు.ఎన్నికల ఓటరు జాబితా,పోలింగ్ ఏజెంట్ల నియామకం తదితర అంశాలపై అఖిలపక్ష నాయకులుతో చర్చించారు.అనంతరం ఆయా పార్టీల నాయకులు లేవనెత్తిన సందేహాలను తహశీల్దార్ నివృత్తి చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్,కాంగ్రేస్,బీజేపీ,సీపీఐ పార్టీల నాయకులు మధుసుదన్ యాదవ్,సయ్యద్ అంజద్,కొడంగల్ నయ్యూం ,కృష్ణంరాజు, ఆర్.మోహన్ రావుయాదవ్,క్రిష్ణయాదవ్,ఇందనూర్ బషీర్ తదితరులు పాల్గొన్నారు.

## పోచారంలో రూ.2 లక్షల ధర పలికిన వినాయకుడి లడ్డూ


కొనుగోలు చేసిన పోచిరెడ్డి కుమారులకు లడ్డూను అందజేస్తున్న ఎస్‌వైఆర్ పౌండేషన్ ప్రధాన కార్యదర్శి సందీప్ రెడ్డి

**ఘట్‌కేసర్ రూరల్, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త:**
పోచారం గ్రామంలోని సుబాష్ చంద్రబోస్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుని లడ్డూను బుధవారం నిర్వహించిన వేలం పాటలో ఆకిటి పోచిరెడ్డి కుమారులు రెండు లక్షల రూపాయలకు దక్కించుకున్నట్లు నిర్వాహకులు తెలిపారు. పోచారం మున్సిపల్ పరిధిలోని గ్రామంలో సుబాష్ చంద్రబోస్ యూత్ అసోసియేషన్ వారు ప్రతి యేటా మాదిరిగానే ఈ సంవత్సరం వినాయకుడి విగ్రహాన్ని ప్రతిష్టించి పూజలు నిర్వహించారు. వినాయకుడి నిమజ్జనపు శోభా యాత్ర సందర్భంగా లడ్డు వేలం పాట నిర్వహించారు. లడ్డూ వేలం పాటలో ఇదే గ్రామానికి ఆకిటి పోచిరెడ్డి కుమారులు వేలం పాటలో పాల్గొని రెండు లక్షల రూపాయలకు లడ్డూను దక్కించుకున్నట్లు తెలిపారు. అనంతరం వినాయకుడి నిమజ్జన శోభాయాత్ర ఎస్‌వైఆర్ పౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌వైఆర్ పౌండేషన్ చైర్మన్ సామల యాదిరెడ్డి, ప్రధాన కార్యదర్శి సామల సందీప్ రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, యువజన సంఘాల సభ్యులు ఎస్‌వైఆర్ పౌండేషన్ సభ్యులు, టీం ఎస్ఎస్ఆర్ సభ్యులు గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీపై అనుచిత వ్యాఖ్యలు చేసే నైతిక హక్కు అసుదుద్దీన్ ఓవైసీకి లేదు

**-కాంగ్రెస్ మైనార్టీసెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.ఏ.వాహీద్**

**వికారాబాద్,సెప్టెంబర్ 27, ప్రభాతవార్త:**
రాహుల్ గాంధీపై అనుచిత వ్యాఖ్యలు చేసే నైతిక హక్కు ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ కి లేదని కాంగ్రెస్ మైనార్టీసెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.ఏ.వాహీద్ పేర్కొన్నారు. ఎంపీ అసదుద్దీన్ రాహుల్ గాంధీపై చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ వాహీద్ బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. అసదుద్దీన్ ఓవైసీ వల్ల మైనార్టీలు ఇప్పటి వరకు చాలా నష్టపోయారని దుయ్యబట్టారు. సెక్యులర్ పార్టీలన్నీ కలిసి ఇండియా కూటమిగా ఏర్పడితే, ఆ కూటమి నాయకుడు గురించి వ్యతిరేకంగా మాట్లాడటం అసదుద్దీన్ చిత్తశుద్ధి ఏంటో తేటతెల్లమవుతుందని మండిపడ్డారు. అసదుద్దీన్‌కు దమ్ముంటే పాతబస్తీ విడిచి ఎక్కడైనా పోటీ చేయగలరా అంటూ సవాల్ విసిరారు. రాహుల్ గాంధీ యొక్క భారత్ జూడో యాత్రను ప్రపంచమంతా ప్రశంసిస్తుంటే అసదుద్దీన్ విమర్శించడం ఎంతవరకు సబబని ఉద్ఘాటించారు. బీజేపీ హుకుం జారీ అయితేనే అసద్ నోరు విప్పుతారని ఆరోపించారు. తెలంగాణలో ముస్లిం మైనార్టీ బహుజన వర్గాలపై జరుగుతున్నటువంటి దాడులను అసదుద్దీన్ ఏనాడు ఖండించలేదని ఆయన దుయ్యబట్టారు. కేసీఆర్ ప్రభుత్వం మైనార్టీలకు 12 శాతం రిజర్వేషన్ ఇస్తామని మోసం చేసినా..వారిని అసదుద్దీన్ పొగడ్తలతో ముంచెత్తుతారని, ఇలా చేయడం యావత్తు ముస్లిం సమాజాన్ని అవమాన పరచడమేనని పేర్కొన్నారు. మైనార్టీ శాఖను సంబంధంలేని వ్యక్తి చేతిలో ఉంటే ఇప్పటివరకు అసద్ ఎందుకు స్పందించలేదని ప్రశ్నించారు. రాష్ట్రంలో ముస్లింల సంక్షేమం సంక్షోభంలో కూరుకుపోయిందని, ఇప్పటి వరకు ఎప్పుడు స్పందించలేదని, ఇప్పుడు ఎందుకు స్పందిస్తున్నారో అందరికీ అర్ధమవుతుందని తెలిపారు. ఎన్నికలు దగ్గర పడుతున్న వేళ రాష్ట్రంలోని ముస్లింలను బుట్టలో వేసుకునే ప్రయత్నం మానుకోవాలని, ముస్లీం సోదరులు అసదుద్దీన్ మాయమాటలు నమ్మే పరిస్థితిలో లేరని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ చెప్పిన విధంగా అసద్ స్పందించటంతో బీఆర్ఎస్, అసదుదీదన్ ఇద్దరు బీజేపీ బీ టీమ్ అన్న సంగతి స్పష్టమౌతుందని విమర్శించారు. హైదరాబాద్ మహా నగరంగా తీర్చిదిద్దడంలో ఇద్దరు నవాబుల హస్తం ఉందని, ఒకరు నవాబ్ మీర్ ఉస్మాన్ అలీ ఖాన్ అని, మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి అని ఈ సందర్భంగా గుర్తు చేశారు. హైదరాబాద్ కి అసదుద్దీన్ చేసిందేమి లేదని, ముస్లిం మైనార్టీల పేరుతో రాజకీయం చేశారు తప్ప పాతబస్తీ అభివృద్ధికి పాటు పడలేరని విమర్శించారు. మరో మారు రాహుల్ గాంధీ గురించి మాట్లాడితే ఊరుకునే ప్రసక్తి లేదని ఆయన హెచ్చరించారు.

## టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి స్వగృహంలో చండీహోమం

**-వేదపండితుల మంత్రోచ్ఛరణల మధ్య ప్రత్యేక పూజలు**
**-హజరైన మాజీ ఎమ్మెల్యే గురునాథ్‌రెడ్డి**

**కొడంగల్,సెప్టెంబర్ 27ప్రభాతవార్త**
కొడంగల్ పట్టణంలోని టీపీసీసీ అధ్యక్షులు ఎనుముల రేవంత్‌రెడ్డి స్వగృహంలో చండీహోమం కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు.మూడు రోజుల పాటు నిర్వహించే చండీహోమంలో భాగంగా బుధవారం మొదటిరోజు రేవంత్‌రెడ్డి సోదరుడు తిరుపతిరెడ్డి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేకువ జామున గోపూజతో పూజలు ప్రారంబించారు.అనంతరం 21 మంది వేదపండితుల వేద మంత్రోచ్ఛరణల మధ్య వాస్తుహోమం, గణపతిపూజ, నవగ్రహ పూజ, మృత్యుంజయ పూజ,అన్నబలి,పూర్ణహుతి,శ్రీనివాస కళ్యాణం తదితర పూజలను మధ్యాహ్నం 2గంటల వారకు శాస్త్రోక్తంగా నిర్వహించారు.రుత్వికులు కిట్టుస్వామి,లక్ష్మీనారాయణజ్యోషి,రాఘవేంద్రశాస్త్రి,కేదర్‌శాస్త్రి,కొర్టికె ప్రకాష్ శర్మ,శేషాల శాస్త్రి,సభాపతి ప్రకాష్‌ల అద్వర్యంలో 8గంటల పాటు నిరంతరం రుత్వికుల వేదమంత్రోచ్ఛకరణలతో ఏకధాటిగా పూజలు కొనసాగాయి. చండీహోమం కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక మండపాలను ఏర్పాటు చేశారు.కాగా చండీహోమం పూజలకు మాజీ ఎమ్మెల్యే గురునాథ్‌రెడ్డితో పాటు నియోజకవర్గంలోని కొడంగల్,బొంరాస్‌పేట్,దౌల్తాబాద్,మద్దూర్,కోస్గీ తదితర మండలాలకు చెందిన కాంగ్రేస్ నాయకులు నందారం ప్రశాంత్,వార్ల విజయ్‌కుమార్, జయక్రిష్ణ,వెంకట్రాములుగౌడ్,నర్సిములుగౌడ్,రాజేష్‌రెడ్డి,కొడంగల్ నయ్యూం, కృష్ణంరాజులతో పాటు పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలిరావడంతో రేవంత్‌రెడ్డి స్వగృహం నాయకులు,కార్యకర్తలతో కిటకిటలాడింది.కాగా చండీహోమం అఖరి రోజు టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి హజరుకానున్నట్లు పార్టీ నాయకులు తెలిపారు.


చండీయాగం పూజలకు హజరైన మాజీ ఎమ్మెల్యే గురునాథ్‌రెడ్డి తదితరులు

## దేవరయాంజాల్‌లో భగత్‌సింగ్ జయంతి


దేవరయాంజాల్‌లో స్వాతంత్ర్యసమరయోధులు భగత్‌సింగ్ జయంతి సందర్భంగ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన నాయకులు పెండెం లక్ష్మినారాయణ, బి.జైపాల్‌రెడ్డి,పలువురు నాయకుల దృశ్యం

**శామీర్‌పేట, సెప్టెంబరు 27, ప్రభాతవార్త**
స్వాతంత్ర్య సమరయోధులు భగత్‌సింగ్ 116వ జయంతి సందర్భంగ దేవరయాంజాల్‌లోని ఆయన విగ్రహానికి పలువురు నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. బుధవారం శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపాల్టీ కాంగ్రెస్ పార్టీ బిసి సెల్ అధ్యక్షులు పెండెం లక్ష్మినారాయణ(నాని) ఆధ్వర్యంలో భగత్‌సింగ్ జయంతి కార్యక్రమం జరిగింది. కాంగ్రెస్, బిజెపి నాయకులు, పలువురు యువకులు పాల్గొని నివాళులు అర్పించారు. దేశం కోసం సేవలు అందించిన భగత్‌సింగ్ జ్ఞాపకాలను స్మరించారు. ఆయన ఆశయసాధన కోసం ప్రతి ఒక్కరం పనిచేస్తామని పలువురు నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తూంకుంట మున్సిపాల్టీ కాంగ్రెస్ అధ్యక్షులు బి.జైపాల్‌రెడ్డి, తూంకుంట మున్సిపాల్టీ కాంగ్రెస్ బిసి సెల్ అధ్యక్షులు పెండెం లక్ష్మినారాయణ(నాని), తూంకుంట మున్సిపాల్టీ బిజెపి అధ్యక్షులు పి.నర్సింహ్మారెడ్డి, రామాలయం మాజీ ధర్మకర్త పి.నర్సింహ్మారెడ్డి, మున్సిపల్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఆర్.శ్రీనివాస్‌యాదవ్, ఎస్సీ సెల్ అధ్యక్షులు హరిగోపాల్,ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు ఎస్.దుర్గయ్య, కాంగ్రెస్, బిజెపి పార్టీల నాయకులు ఆర్.నాగరాజుగౌడ్, ఎం.నర్సింగ్‌రావు, జి.రాజు, కె.సుధాకర్‌రెడ్డి, బి.నరేందర్‌రెడ్డి, ఎన్.శ్రీనివాస్, పి.సాయిలు, ఎ.అశోక్, పి.కిరణ్‌గౌడ్, ఆర్.శ్రీనివాస్‌రెడ్డి, ఆర్.మల్లిఖార్జున్‌గౌడ్, ఎన్ఎస్‌యుఐ నాయకులు పి.సాయి, మనీష్, తదితరులు పాల్గొన్నారు.

## ఉషాశ్రీకి ఉత్తమ ఉపాధ్యాయురాలుగా అవార్డు

**- మండలానికే గర్వకారణము : వైస్ ఎంపిపి రాజేష్‌పటేల్**


ఉత్తమ ఉపాధ్యాయురాలు ఉషాశ్రీని సన్మానిస్తున్న వైస్ ఎంపీపీ, ఉపాధ్యాయులు

**కొందుర్గు, సెప్టెంబర్ 27, (ప్రభాతవార్త) :**
విద్యాబోధనలో విద్యార్థుల కోసం అంకితభావంతో విధులు నిర్వర్తించే ఉషాశ్రీ ఉపాధ్యాయురాలికి జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయురాలుగా అవార్డు రావడం అభినందనీయమని అంతేగాకుండా మండలానికే గుర్తింపు అని మండల పరిషత్ ఉపాధ్యక్షుడు రాజేష్‌పటేల్ అన్నారు. బుధవారం స్థానిక బాలికల ప్రాథమికోన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ఉత్తమ ఉపాధ్యాయులు అవార్డు గ్రహితను సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి కిష్టారెడ్డి, సంఘసేవకులు కందుకమల సుధాకర్‌రావు, పెద్ద శ్రీనివాస్‌గుప్త, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు వెంకట్‌రెడ్డి, వర ప్రసాద్, ప్రేమ్‌సాగర్, మోహన్‌రావు, శ్రీధర్‌రెడ్డి, శేఖర్‌గౌడ్‌లతో పాటు ఉపాధ్యాయ బృందం శివలింగమ్మ, స్వామిగౌడ్, రత్న, లక్ష్మీ, అనురాధ, అప్పల రాజు పాల్గొన్నారు.

## కురుమలు ఐక్యమత్యంగా ఉండాలి

**షాబాద్, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త :** కురుమలంతా ఐక్యమత్యంగా ఉండాలని కురుమ సంఘం మండల అధ్యక్షుడు మద్దూరి పాండు అన్నారు. బుధవారం మండల పరిధిలోని కుమ్మరిగూడ గ్రామంలో కురుమ సంఘం జెండాను గ్రామ అధ్యక్షులు క్యామ నారాయణ జెండాను ఆవిష్కరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... కురుమలు రాజకీయంగా, ఆర్థికంగా అన్ని రంగాల్లో రాణించాలని సూచించారు. కురుమలు తమ పిల్లలను ఉన్నత చదువులు చదివించి మంచి ప్రయోజకులుగా తీర్చిదిద్దాలన్నారు. ఈకార్యక్రమంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షులు నర్సింలు, నాయకులు నరేందర్, కృష్ణ ఉన్నారు.


జెండాను ఆవిష్కరిస్తున్న నారాయణ తదితరులు